జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:09 | మంగళవారం ఆగస్ట్ 18, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగననున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా


2లో

బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం జరిగి ప్రజలకు నష్టం జరిగితే.. పరిహారం ఇప్పించే అధికారం కోర్టులకు ఉంటుందా? లేదా కొత్త అణు చట్టంలోని పరిమితులే వర్తిస్తాయా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత సంస్థ చెల్లించాల్సిన పరిహారాన్ని రూ.3,000 కోట్లకు పరిమితం చేయడంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం ధర్మాసనం విచారించింది.


2లో

ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..
రాహుల్ గాంధీకి ఊరట

- రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట
- ఈడీ, సీబీఐ నివేదిక సమర్పణకు బ్రేక్


2లో

ప్రభుత్వ వైద్యులు అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్

- అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్
- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం
- పేదలకు ఉచిత వైద్యం, ఆహారం, వసతి
- 2027 డిసెంబర్‌లోపు 4 ఆస్పత్రుల పూర్తి
- ఆరు నెలలకు ఒక ఆస్పత్రి ప్రారంభం
- ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ తరహాలో నిర్వహిస్తాం



హైదరాబాద్: విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యాంశాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఋుత్ష్ట్ర =వసఎఅ) అన్నారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్‌లో మర్రిచెన్నారెడ్డి టిమ్స్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

"ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. ప్రతి పేదవాడికీ ఉచిత వైద్యం అందిస్తున్నాం. మా పాలనలో ఆరోగ్య శ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం. రోగులతో పాటు ఆస్పత్రికి వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తున్నాం. పేదలకు విశ్వాసం కలిగిస్తే మన జన్మ సార్థకం అయినట్లే. మన నర్సింగ్ స్టాఫ్‌పై జర్మనీ, జపాన్, దక్షిణకొరియా దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి.

2027 డిసెంబర్ 9లోపు ఉస్మానియా, ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్ ఆస్పత్రులను పూర్తిచేస్తాం. ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభిస్తాం. కార్పొరేట్ ఆస్పత్రుల్లాగే వీటిని నిర్వహిస్తాం. రోగులకు 70 శాతం నర్సింగ్ సిబ్బంది, మిగతా 30 శాతం వైద్యులు సేవలు అందిస్తారు. ఆరోగ్యశ్రీ కింద ప్రైవేట్‌లో ఎక్కువ నిధులు ఇస్తున్నాం. ప్రభుత్వ వైద్యులు ఆస్పత్రుల్లో అదనపు సేవలు అందిస్తే ప్రోత్సాహకాలు ఇస్తాం. కష్టం వస్తేనే సంక్షేమ పథకాలు ఉచితంగా పొందాలని అనుకుంటారు. గౌరవంగా బతకాలి, కష్టపడాలి అని ప్రజలు కోరుకుంటారు. సంక్షేమ పథకాలు తగ్గించాలంటే ప్రజలు స్వతంత్రంగా బతికేలా అవకాశాలు కల్పించాలి" అని రేవంత్ అన్నారు.



ఆగస్టు 30 నుంచి కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమం

తిరుమల: రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు కారీరిష్టి యాగం (వరుణ యాగం), వరుణజపం, పర్జన్యశాంతి (ఇంద్ర యాగం) హోమాలను తితిదే నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 32 మంది వేద, శ్రౌత, స్మార్తపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సెప్టెంబర్ 3న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. ధర్మగిరి వేద విజ్ఞన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు


2లో

22ఏ అప్‌డేట్‌లో పారపాటు..

అధికారుల తరఫున సారీ: మంత్రి పొంగులేటి



- ప్రైవేటు ఆస్తులకు ఆటంకం కలిగించాలనే ఉద్దేశం లేదు
- నాలుగు జిల్లాల నుంచి 750 దరఖాస్తులు
- నిషేధిత జాబితా అప్‌డేట్‌లో పారపాటు
- ప్రైవేట్ ఆస్తులను 22ఏ నుంచి త్వరలో తొలగిస్తాం
- ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ: 18005994788
- భూములు సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందొద్దు

2లో

డీఎస్సీపై మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

మంత్రి అచ్చెన్నాయుడు

- నిరుద్యోగులను మోసం చేసింది బొత్స కాదా?
- డీఎస్సీపై 300 కోర్టు కేసులు వేశారు
- ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యువత భవిష్యత్తుతో రాజకీయం చేయొద్దు


2లో

ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: పవన్



- ఘటనపై పవన్ కల్యాణ్ విచారం
- గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు
- అవసరమైతే ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సేవలు
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం
- బాధ్యులుగా తేలితే కఠిన చర్యలు
- బాధిత కుటుంబానికి అవసరమైన వైద్య సాయం
- సమస్యలకు పరిష్కారం ఉంటుందని పవన్ సూచన

పిఠాపురం : రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారిని గుర్తించి, రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. ఏఈ కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, ఇందులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన నుంచి బయటపడిన నూకరాజు మనుమడి ఆరోగ్య పరిస్థితి వివరాలను కూడా పవన్ అడిగి తెలుసుకున్నారు.

2లో

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు
- ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి మేరకు ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది


2లో

అమరావతి పనులు వేగవంతం

- మంత్రి పొంగూరు నారాయణ
- 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభం
- రూ.41,187 కోట్ల రుణం సమీకరణ
- రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు
- 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులు


2లో

సంపాదకీయం

బహుళార్థక రంగస్థల కవిత 'నీలవేణి'



"ఈ పిచ్చి ప్రపంచం లాగే నువ్వు కూడా ఎందుకురా ఈ ప్రేగులెముకల దేహం కోసం మరణిస్తావు?"..."మీరంతా కళ్ళు ఉన్న గుడ్డివాళ్ళు. అందుకే ఇంత హింస, ఇన్ని అత్యాచారాలు జరుగుతున్నా సబ్ ఠీక్ హై అంటున్నారు. మేం చూడగలిగే గుడ్డి వాళ్ళం"..."మేం చేస్తే నేరం. మీరు చేస్తే చట్టబద్ధం, మేం చేస్తే కామం, మీరు చేస్తే శృంగారం"... ఇలాంటివి మరెన్నో తాత్విక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సంఘర్షణలను అత్యంత కళాత్మకంగా, యిప్పటివరకు ఏ తెలుగు నాటకమూ ప్రదర్శించని విధంగా, ఒక మహా అద్భుత ఇంద్రజాల ప్రదర్శన లాగా తన జనపదం నాటక రిపర్టరీ ద్వారా, తాను రచన చేసి, పరికల్పన, దర్శకత్వం చేసి 'నీలవేణి' నాటకాన్ని ఇటీవల రవీంద్ర భారతిలో ప్రదర్శించాడు శ్రీనివాస్ దెంచనాల. ప్రాథమిక ప్లాట్ కోసం గొల్లపూడి మారుతీరావు నాటకం 'కళ్ళు'ను వాడుకున్నాను అని చెప్పాడు.

'నీలవేణి' సాంఘిక, పౌరాణిక, తాత్విక, శాస్త్రీయ, జానపద లక్షణాల సంయోగం. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసి కొడిగట్టుతున్న నాటకపు దీపాన్ని దేదీప్యమానం చేసింది. మసక చీకటి నేపథ్యంలో నీలిరంగు దీపాల కాంతిలో రంగస్థలం మీద ఆరంభమై ప్రేక్షకుల ఉత్సుకతను తారాస్థాయికి తీసుకుపోయింది. కాంతులు విరజిమ్మే కనకదుర్గ విగ్రహం ముందు కళాకారుల గానం, నృత్యం కనకదుర్గామాతను ఆవాహన చేస్తూ సాగే అభినయం శాస్త్రీయ సంస్కృత నాటకపు 'నాంది' 'ప్రస్తావన'లను తలపింపచేసింది. విగ్రహం నుండి కనక దుర్గ ప్రత్యక్షం అవడం ఒక కన్నుల పండగ. ఆరంభంలోను అంతిమ దృశ్యంలోను నీలవేణి రంగడిని చంపవద్దని వారించినప్పుడు, దేవత మానవులతో కలిసి సంభాషించడం, అదీ సామాజిక న్యాయం కోసం, ఇది తెలుగు నాటకరంగంలో అపూర్వ ఘట్టం.

ఒక వృద్ధ అంధ భిక్షకుడు చీకట్లో నడిచేవారిని జాగ్రత్తగా వెలుగువైపు నడవాలని పదే పదే హెచ్చరిక చేయడాన్ని దర్శ కుడు సంగీతంలోని తీవటఠిఅఅ లాగా వాడుకొని భౌతిక, స్థానిక, తాత్విక స్థాయిని, యూనివర్సల్ స్థాయిని దాటించి ఒక మార్మిక స్థాయికి తీసుకుపోతాడు ప్రేక్షకుడిని. ప్రతీ దృశ్యమూ ఒక కవితా ఖండికను చూసిన అనుభూతిని అందిస్తుంది. ఈ నాటకంలోని మౌలిక అంశం మనసుకూ, శరీరానికీ మధ్య సంఘర్షణే అయినప్పటికీ, దేహం అశాశ్వతతత్వాన్ని వివరించి, మహా ఆశ్చర్యంగా నాయకుడు (ఆలం సందీప్) క్లైమాక్స్‌లో కళ్ళల్లో త్రిశూలాన్ని దించుకున్నాక పారడాక్సికల్‌గా ప్రఖ్యాత గాయకుడు జంగిరెడ్డి గొంతుతో నేపథ్యంలో "నీ రక్త మాంసపు ప్రేగులెముకల దేహమును జూసే ప్రేమిస్తినీ" అని వినడం లోని రసానుభూతిని నాటకాన్ని చూసి మాత్రమే పొందగలం. ప్రేమకీ--కామానికీ, స్వేచ్ఛకూ--కట్టుబాటుతనానికీ, గ్రామానికీ--నగరానికీ, విలువలకూ--కెరీరిజంకూ ఉన్న సంఘర్షణనూ అనివార్య బంధాన్నీ ఏక స్థల కాల సందర్భంలో చూపించడం దర్శకుడి ఊహా నైపుణ్యానికి నిదర్శనం. నాటక కథ సాధారణమైనదే అనిపించినా దర్శకుడి తిరుగుబాటు ధోరణి చాలామందిని రస వ్యాకులతకు గురిచేస్తుంది. ప్రదర్శనశైలిలోని ప్రాచీన సంస్కృత, జానపద, ఆధునిక సంప్రదాయాల మేళవింపు, వస్తువులోని బహుళ వస్తువులు మన తెలుగు నాటకానికి ఒక అసాధారణమైన ఆధునికానంతరతను ఇస్తున్నాయి.

అయిదుగురు అంధ భిక్షకులు హైదరాబాద్ నగర పొలిమేరల్లో శిథిల కనకదుర్గ గుడి పక్కన నివసిస్తూ రకరకాల మోసాలకు గురవుతుంటారు. నాటకంలో మొదటి మలుపు గుడ్డివాళ్ళకు చూపు తెప్పించే డాక్టర్ పక్క ఊరికి రావడం. ఆ గుడ్డివాళ్ళందరూ తమలో యువకుడైన రంగడి మీద పూర్తి విశ్వాసంతో తాము కూడబెట్టుకున్న డబ్బుతో అతనికి శస్త్రచికిత్స చేయిస్తారు. కానీ చూపు వచ్చిన రంగడి మనస్తత్వంలో విపరీతమైన మార్పు వస్తుంది. అది అతన్ని ప్రేమించిన నీలవేణి (మామిడి శ్రీలక్ష్మి)తో సహా అందరినీ దుఃఖాగ్రహానికి గురిచేస్తుంది. చూపు వచ్చిన రంగడు తను జీవించిన పరిసరాలను అసహ్యించుకొని, వాళ్ళను వదిలేసి తన దారి తాను చూసుకొని వెళ్ళిపోయినాక కూడా, నీలవేణితో ఉన్న ప్రేమ, శృంగార సంబంధాలను తెంపుకోలేకపోతాడు. అటు డబ్బు మీది వ్యామోహంతో తనను నమ్ముకున్న గుడ్డివాళ్ళను మోసం చేసి, వాళ్ళచేతనే భిక్షాటన చేయించి, కళ్ళున్న వాళ్ళను గుడ్డివాళ్ళుగా నటింపజేసి వాళ్ళ చేతనే డబ్బు సంపాదించే వ్యాపారం చేసి, రంగడు ఎమ్మెల్యేగా ఎన్నికవుతాడు. ఎంత సంపాదించినా, గొప్ప పదవిని దక్కించుకున్నా, నీలవేణి పట్ల అతనికి ఉన్న కోరిక, ప్రేమ అతన్ని విచక్షణా జ్ఞానం కోల్పోయేట్టు చేసి ఆమెను బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ఆమె చేత నిరాకరింపబడతాడు. అతని మీద నమ్మకం పోయిందని, అతను ఇదివరకటి రంగడు కాదని నీలవేణి తేల్చిచెప్పినా వినకుండా మీదకు వస్తుంటే, ఆమె ఆగ్రహించి కనకదుర్గా మాత త్రిశూలంతో అతని కళ్ళు పీకేయబోతుంది.

నేరేడ బాలరాజుకు ఘన నివాళులు

మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ పూలమాల వేసి నివాళులు

కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన బానోతు కొండ

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సోమవారం, ఆగస్టు 17 :- ఆగస్టు 17:



మండల కేంద్రంలో నేరేడ బాలరాజు మృతదేహానికి మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు.

ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ బాలరాజు మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వేమూరి ప్రసాద్, బాజీ, మున్న, సిద్దు, భూషి, పత్తిపాటి సురేష్, నవీన్, సంపత్, షేక్ జాన్ పాషాతో పాటు రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొని బాలరాజుకు నివాళులర్పించారు.

డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించి, మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో ఫలితాలను వెల్లడించామని, అభ్యర్థుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు.

ఎలాంటి లోపాలు లేవు

నోటిఫికేషన్‌లో గానీ, నియామకాల్లో గానీ ఎలాంటి లోపాలు లేవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొందరు ఉద్దేశపూర్వకంగా కోర్టు కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని, కూలీలతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ అభ్యర్థుల ప్రతిభను కించపరుస్తున్నారని, దీనిపై ఉపాధ్యాయులే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు.

అసెంబ్లీ చర్చకు సవాల్

ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. డీఎస్సీ అంశంపై చర్చించే ధైర్యం ఉంటే సభకు రావాలని, అసెంబ్లీలో వాస్తవాలు మాట్లాడకుండా బయట అనవసర వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.

జవాబుదారీతనమే ప్రాధాన్యం

ప్రజల పట్ల పూర్తి బాధ్యతతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తులోనూ విద్యా విధానంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

డీఎస్సీపై మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

మొదటిపేజీ తరువాయి

అమరావతి, ఆగష్టు 17 :

ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరుతో ఆశలు చూపి మోసం చేసిన వైకాపాకు, బొత్స సత్యనారాయణకు డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. శాసనమండలిలో బొత్స చేసిన వ్యాఖ్యలకు ఆయన బదులిచ్చారు.

కోర్టు కేసులతో అడ్డంకులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడితే, ఆ ప్రక్రియను అడ్డుకునేందుకు వైకాపా 300 కేసులు వేసిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తుంటే అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరిని చూపుతోందని తెలిపారు.

చర్చకు సిద్ధం

డీఎస్సీపై శాసనమండలిలో ఎప్పుడైనా సమగ్ర చర్చకు సిద్ధమని, వైకాపా పాలనలోని నిర్వాకాలపై బుక్‌లెట్ ఇస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను కించపరచవద్దని, నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయం చేయడం మానుకోవాలని తెలిపారు.

అమరావతి పనులు వేగవంతం

మొదటిపేజీ తరువాయి

అమరావతి, ఆగష్టు 17 :

అమరావతి రాజధానిలో 119 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులకు గాను 97 పనులు ప్రారంభమయ్యాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. వివిధ ఆర్థిక సంస్థల ద్వారా రూ.41,187.70 కోట్ల రుణాలు సమీకరించామని పేర్కొన్నారు.

ప్లాట్ల కేటాయింపు పూర్తి

ల్యాండ్ పూలింగ్ కింద 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు 98 శాతం పూర్తయిందని, వాటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.2,248.02 కోట్ల కౌలు చెల్లించినట్లు మంత్రి వివరించారు.

గ్రామాల్లో మౌలిక వసతులు

రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి పనులు చేపడుతున్నామని, ఆగస్టు 27న టెండర్లు ఖరారు చేస్తామని తెలిపారు. ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

22ఏ అప్‌డేట్‌లో పారపాటు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 అప్లికేషన్లు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడారు. "22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగింది. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నాం. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దు" అని పొంగులేటి అన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి

2026: మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ కేకేసీ యూనియన్ ప్రతినిధులు కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలను ఇప్పటికే కేబినెట్‌లో చర్చించామని తెలిపారు. త్వరలోనే రవాణా శాఖ తరఫున కార్మిక శాఖతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో కార్మికుల సంక్షేమం కోసం హామీ ఇచ్చిన విధంగా వీలైనంత త్వరలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఆటో ఛార్జీల పెంపుపై పరిశీలన

ఆటో ఛార్జీలను పెంచాలని ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. 2012లో ఆటో ఛార్జీలు పెరిగాయని, దాదాపు 14 సంవత్సరాలుగా ఛార్జీల పెంపు జరగలేదన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఆటో కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు.అయితే ప్రయాణికులపై అదనపు భారం పడకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలపై దుష్ప్రచారం చేయొద్దు

ఆర్టీసీ తరఫున ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి ఆర్టీసీనే ఆటోలు నడుపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఆర్టీసీకి ఎలాంటి ఆలోచన లేదని తేల్చి చెప్పారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయదని స్పష్టంగా పేర్కొన్నారు.లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టిలాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ, రైల్వే, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను పరస్పరం అనుసంధానం చేసి ప్రయాణికులకు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ఆర్టీసీ రైళ్లు కొనుగోలు చేయదని, రైల్వే సంస్థలు ఆటోలు కొనుగోలు చేయవని, అదే విధంగా ఆర్టీసీ కూడా ఆటోల కొనుగోలుకు వెళ్లదని మంత్రి స్పష్టం చేశారు.డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.1.50 లక్షల సాయంఆటో కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం వినియోగంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రెట్రో ఫిట్మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ఒక్కో ఆటోకు

ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

మొదటిపేజీ తరువాయి

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఈ కేసులో నివేదికను అలహాబాద్ హైకోర్టులో సమర్పించొద్దని ఈడీ, సీబీఐలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ జరిగేవరకు ముందుకు తీసుకువెళ్లొద్దని అలహాబాద్ హైకోర్టుకు సూచించింది. ఆగస్టు 20న జరగాల్సిన విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ విషయం అంత తీవ్రమైనదైతే.. ఇన్నాళ్లూ దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనం వహించాయని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన భాజపా నేత దర్యాప్తు సంస్థలకు చేసిన ఫిర్యాదుపై గతంలో అలహాబాద్ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు చేసి, నివేదిక సమర్పించాలని ఈడీ, సీబీఐలను ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. రాహుల్ గాంధీ సుప్రీం కోర్టు (గ్రాబజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించారు. కేసును దిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది.

బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ నేతృత్వంలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు ఈ చట్టాన్ని సవాల్ చేశారు.

అణు ప్రమాదం జరిగితే బాధ్యత వహించే సంస్థలపై పరిమితుల (శాంతి చట్టం ద్వారా) వల్ల.. భద్రత విషయంలో నిర్లక్ష్యానికి అవకాశం ఉంటుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న చీఫ్ జస్టిస్ (జస్టఅవట జీబర్‌అఎవ) సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. "ప్రమాద బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించకుండా ఆ చట్టం అడ్డుకోగలదా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి అణు విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకే ఈ పరిమితిని విధించినట్లు అభిప్రాయపడింది. అణు ప్లాంట్ల పర్యవేక్షణ సంస్థ నియామకాల్లో పారదర్శకతపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నియంత్రణ సంస్థ సభ్యుల నియామకంలో ప్రయోజనాల సంఘర్షణ (జశీబఅతశ్రీఱష్ శీట x‌త్రవతీవర్) ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కీలక అంశాలపై తదుపరి విచారణలో కేంద్రం ఇచ్చే వివరణపై స్పష్టత రావాల్సి ఉంది. అణు రియాక్టర్లకు సంబంధించి 'సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ' (శాంతి) చట్టం-2025 ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన సంగతి తెలిసిందే.

ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

ఐఎస్ఐ మద్దతు కలిగిన షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనే ఉగ్రవాద గ్రూప్‌ను నాశనం చేసినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే.. ఆ గ్రూప్‌నకు చెందిన 200 మందికిపైగా సభ్యుల్ని అరెస్టు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తద్వారా దాని విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదం విషయంలో భారత్ కఠిన వైఖరికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు.

"షహజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్ర కార్యకలాపాల్లో ప్రమేయం ఉంది. ఈ క్రమంలోనే భారత భద్రతా దళాలు ఇటీవల 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో సమన్వయంతో కూడిన ఆపరేషన్‌లు నిర్వహించాయి. 200 మందికిపైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేసి.. భట్టీ నెట్‌వర్క్‌ను నాశనం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ గ్రూప్ నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆయుధ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టళ్లు, తూటాలు, గూఢచర్యం కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు సహా పెద్దఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా తెలిపారు.

ఇదిలా ఉండగా.. గత నెలలో మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఓ భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ షహజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై 112 మందిని అధికారులు ప్రశ్నించారు. గ్యాంగ్‌స్టర్ భట్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాల వైపు యువతను ఆకర్షించడానికి, వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ అధికారి ఒకరు తెలిపారు.

ప్రభుత్వ వివరాల ప్రకారం.. షహజాద్ భట్టీ నెట్‌వర్క్ (రాదీచీ) అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద గ్రూప్. భారత్‌లో పలు బాంబు దాడులు, హత్యల వెనుక దీని హస్తం ఉంది. పోలీస్, రక్షణ, మతపరమైన ప్రదేశాలను రెక్కీ చేసేందుకు, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తోంది. భట్టీపై ఎన్ఐఏ పలు కేసులను దర్యాప్తు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా పేర్కొంటూ ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

మొదటిపేజీ తరువాయి

బాలుడికి అవసరమైన వైద్య సాయం అందించి పూర్తి స్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందని, క్షణికావేశం, మానసిక ఒత్తిడికిలోనై ఎవరూ ప్రాణాలు తీసుకునే నిర్ణయాలు తీసుకోవద్దని పవన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులను సంప్రదించి చట్టపరమైన సహాయం పొందాలన్నారు. ప్రాణం అమూల్యమైందని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మొదటిపేజీ తరువాయి

మీ తప్పులకు ప్రభుత్వ అధికారులు బలి కావాలా?

తప్పు మీరు చేస్తే శిక్ష వారు అనుభవించాలా?

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర బయటపడటంతో ఆ తప్పును అధికారులపైకి నెట్టే ప్రయత్నం మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్నారు.22ఏ నిషేధిత భూముల విషయంలో భూదందా వెలుగులోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి "సారీ" అంటూ తప్పించుకుని, అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు ప్రజల జీవితాలతో ముడి పడి ఉన్న అంశాల్లో సరిదిద్దుకోలేని తప్పు చేసి, "సారీ" చెప్పి తప్పించుకుంటే సరిపోదు రేవంత్ రెడ్డికళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఇక రావేమోనని పేదలు ఆందోళన చెందుతున్నారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంతో ఎంతోమంది మానసిక వేదనకు గురయ్యారనీ

బాధ్యులైన అధికారులపై మీరు చర్యలు తీసుకోవడం కాదు.. మీ నిర్లక్ష్యం, మీ ప్రభుత్వ వైఫల్యంపై ముందు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ అధికారులపై మీరు సీరియస్‌గా ఉండటం కాదు.. తెలంగాణ ప్రజలు మీ ప్రభుత్వంపై సీరియస్‌గా ఉన్నారన్నారు

కక్రు కాల్చి వాత పెట్టేందుకు తగిన సమయం కోసం ఎదురు చూస్తున్నారు.మీరు ఎన్ని సార్లు సారీ చెప్పినా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.

ప్రజావాణిలో రెవెన్యూ సమస్యలే అధికం.. ప్రజల గోసకు అద్దం

కందుకూరు న్యూస్ (ఆగస్ట్ 17)జనసముద్రం

కందుకూరు మండలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 దరఖాస్తులు అందాయి. వీటిలో 7 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు, ఒకటి మిషన్ భగీరథ శాఖకు, మరోకటి పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినవిగా ఉన్నాయి.

మొత్తం 9 దరఖాస్తుల్లో 7 దరఖాస్తులు రెవెన్యూ సమస్యలపైనే రావడం గమనార్హం. దీంతో



మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి గోస ఏ విధంగా ఉందో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను అధికారులు కేవలం స్వీకరించడమే కాకుండా, సమస్యల మూలాలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అభినందనలు తెలియజేసిన పట్లవీడు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఆగష్టు 17;



శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కమిటీ అభ్యర్థన మేరకు పట్లవీడు గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం కు స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సిఫారసులతో దేవాదాయ శాఖ వారి తరఫున శ్రీవాణి ట్రస్టు ద్వారా రామాలయం కు 40 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈ మంజూరు విషయంలో పంగులూరు పుల్లయ్య సలహాలతో, కుర్రి శివారెడ్డి వారి ప్రోత్సాహంతో ఆలయ కమిటీ వారు ప్రభుత్వంతో అధికారులు సమన్వయంతో రామాలయంనకు నిధులు మంజూరు చేయటం జరిగింది.మా అభ్యర్థనను మన్నించి ప్రభుత్వం వారి నుంచి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి ఆలయ కమిటీ పట్లవీడు గ్రామ ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నట్లు పట్లవీడు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు తెలిపారు.

చేపల చెరువు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

•వేండ్ర భాస్కరరావు డిమాండ్



మొగల్తూరు ఆగష్టు 17 జనసముద్రం ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో నివాసముంటున్న భాస్కర్ రావు కు జిల్లెడుతిప్ప గ్రామం స్మశాన వాటిక వద్ద 120 సెంట్లు తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన చేపల చెరువులు ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లెడుతిప్ప గ్రామానికి చెందిన చేపల చెరువును ధ్వంసం చేసిన వారిపై అధికారులు వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని వేండ్ర భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం అధికారులు దృష్టిలో ఉండగా సంఘస్తులు ఇష్టనుసారంగా వ్యవహరించి చెరువుకు నష్టం కలిగించడం వల్ల భారీగా నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. ఈ దాడుల్లో ఉపయోగించిన యంత్రాలను సైతం అధికారులు సీజ్ చేసి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

అమడగురు ఆదర్శ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తు



జనసముద్రం న్యూస్ అమడుగురు 17/08/2026

ఆమడగూరు మండలం ఆగస్టు 17 గాజులపల్లి దగ్గర వెలిసిన ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులకు పని చేయుటకు దరఖాస్తుచేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ శ్రీమతి కే శిరీష బాయితెలిపారు ఆదర్శ కళాశాలలో 9 10 11 12 తరగతి లకు పిజిటి భౌతిక శాస్త్రం బోధించుటకుగాను గంటల ప్రకారం గంటకు 250 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వబడుతుంది సంబంధిత సబ్జెక్టులో ఎంఎస్సీ బీఈడీ అర్హత కలిగి ఉండవలెను అర్హత కల అభ్యర్థులు మీ దగ్గర ఉన్న సర్టిఫికెట్స్ అదర్స్ పాఠశాలలో సమర్పిస్తే ప్రిన్సిపల్ శిరీష భాయ్ మేడం ఎంఈఓ ఆఫీస్ లో అప్లికేషన్ అందజేస్తారని తెలియజేశారు చేస్తారని

గంగ పేరూరు తాగునీటి వసతి





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 17:

రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు గ్రామం ప్రజలకు నీటి సౌకర్యం కల్పించడం జరిగింది..

ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు గ్రామం లో నీటి సౌకర్యం కోసం గంగ పేరూరు అరుంధతి వాడలో ప్రజల సౌకర్యం కోసం సింగిల్ ఫేస్ మోటర్ ప్రారంభించిన.

గంగపేరూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉదండం వెంకటసుబ్బయ్య మరియు గ్రామ సచివాలయం సెక్రటరీ లలిత్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉదండం వెంకటసుబ్బయ్య,పంచాయతీ సెక్రెటరీ లలిత్,బూత్ ఇంచార్జ్ రాజనాల రమేష్ సచివాలయం సిబ్బంది మరియు అరుంధతి వాడ ప్రజలు పాల్గొన్నారు.

సమన్వయంతోనే మండల అభివృద్ధి: సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు17 ద్వారకాతిరుమల ప్రతినిధి.



ద్వారకాతిరుమల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం జడ్పీటీసీ చిగురుపల్లి సామ్యులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, మండలంలోని వివిధ పంచాయతీల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలిన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మండల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా, మండల స్థాయి అధికారులు మరియు ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీల్లోని సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట్రావు, సొసైటీ చైర్మన్ అక్కిశెట్టి సుధాకర్, అద్దంకి శేఖర్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మృత్యువులోనూ వీడని బంధం..

బావిలో పడి అన్నదమ్ముల మృతి

సంతకవిటి: బావిలోని మోటారు బాగుచేసే క్రమంలో లోపలికి దిగిన తమ్ముడు తిరిగి రాకపోవడంతో తీసేందుకు దిగిన అన్న ఊపిరాడక మృతిచెందిన ఘటన విజయనగరం జిల్లా సంతకవిటి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం మజ్జిలపేటకు చెందిన మొజ్జాడ అసిరినాయుడు, వరలక్ష్మి దంపతుల కుమారులు ఎం.రామకృష్ణ (25) పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. ఎం. విష్ణుమూర్తి (23) అగ్నివీర్ శిక్షణ పూర్తి చేసుకున్నాడు. హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈనెల 9న ఇద్దరూ కలిసి స్వగ్రామానికి వచ్చారు. సోమవారం తల్లితో కలిసి తాతగారి ఊరు సంతకవిటి మండలం పనసపేట వచ్చారు.

జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డా.గడ్డం వెంకన్నకు ప్రొఫెసర్ గా పదోన్నతి

హనుమకొండ ఆగస్టు 17 (జనసముద్రం)



సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న జానపద విజ్ఞాన అధ్యయనంలో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు.ఈ మేరకు సోమవారం హైదరాబాద్ బాచుపల్లి లోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయంలో ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ఉత్తర్వులు అందజేసి వెంకన్నను అభినందించారు.డాక్టర్ గడ్డం వెంకన్న గత 30 ఏళ్లుగా జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇతడికి 30 ఏళ్ల పరిశోధన, 15 ఏళ్ల బోధన అనుభవం ఉంది. 'పటం కథలు – కథకులు' అనే అంశంపై పరిశోధన చేసి గ్రంథాన్ని వెలువరించారు. జానపద గిరిజన విజ్ఞాన బహుముఖంశాలపై ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలలో పర్యటించి 30 కి పైగా పుస్తక రచనలు చేశారు. జాతీయ అంతర్జాతీయ పత్రికలు, జర్నల్స్, పుస్తకాల్లో 70 వరకు వ్యాసాలు ప్రచురించబడ్డాయి. వివిధ జాతీయ స్థాయి సెమినార్లలో పాల్గొని 50 వరకు పత్ర సమర్పణ చేశారు. జానపద గిరిజన విజ్ఞానపీఠంలో డాక్టర్ వెంకన్న పర్యవేక్షణలో ఆరుగురు పిహెచ్ డి, ముగ్గురు ఎంఫిల్ విద్యార్థులు పరిశోధన పూర్తి చేసి డిగ్రీలు పొందారు.జానపద గిరిజన విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో చేపట్టిన పలు ప్రాజెక్టుల్లో భాగంగా వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, విశాఖపట్నం, తూర్పుగోదావరి, చిత్తూరు, కడప జిల్లాల్లో పర్యటించి జానపద గిరిజన విజ్ఞాన బహుముఖంశాల సేకరణలో తన వంతు సహాయ సహకారాలు అందించారు.అంతరించిపోతున్న జానపద గిరిజన కళారూపాలు, కళాకారులను గుర్తించి ఆడియో, వీడియో, ఫోటో మాధ్యమాల్లో డాక్యుమెంటేషన్ చేశారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన పలు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి కళోత్సవాల్లో పాల్గొని అవి విజయవంతం కావడానికి కృషి చేశారు.ఇప్పటివరకు డాక్టర్ గడ్డం వెంకన్న తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ గా, చిత్రవాణి ఇన్చార్జి డైరెక్టర్ గా, డిజైన్ విభాగం శాఖాధిపతిగా జానపద కళల శాఖాధిపతిగా, వరంగల్ లోని జానపద విజ్ఞాన అధ్యయన శాఖ శాఖాధిపతిగా, పాఠ్య ప్రణాళిక మండలి సభ్యులుగా, రాజమండ్రిలోని సాహిత్య పీఠం పీఠాధిపతిగా, తిరువనంతపురంలోని ఫోజిల్స్ (ఫోక్లోర్ సొసైటీ ఆఫ్ సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్) కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు.2025 సంవత్సరంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును పొందారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ థౌజండ్ పిల్లర్స్, రోటరీ క్లబ్ ఆఫ్ హన్మకొండ, తెలుగు భాషోద్యమ సమాఖ్య వారిచే ఉత్తమ అధ్యాపక పురస్కారాలను పొందారు.ఈ సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, తెలంగాణ తెలుగు అకాడమీ డైరెక్టర్ ఆచార్య భట్టు రమేష్ లకు వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.జానపద గిరిజన విజ్ఞాన పీఠం బోధన, బోధనేతర, నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థులు, పరిశోధకులు వెంకన్నను అభినందించారు.

పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యేకు లేదు: యువజన కాంగ్రెస్ నేత ఎర్రోళ్ల చైతన్య కుమార్

ఎల్కతుర్తి, ఆగస్టు 17 (జనసముద్రం):



హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు రాజకీయ ఉనికి కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌పై విమర్శలు చేస్తున్నారని హుస్నాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార్ ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే నైతిక స్థాయి మాజీ ఎమ్మెల్యేకు లేదని అన్నారు.హుస్నాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు చేసిన వ్యాఖ్యలను చైతన్య కుమార్ తీవ్రంగా ఖండించారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోయిందో, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, అర్హులకు రేషన్ కార్డులు ఎందుకు అందించలేకపోయిందో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.హుస్నాబాద్ ప్రజల చిరకాల స్వప్నమైన గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడమే తన బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారని తెలిపారు. ప్రాజెక్టు కాలువల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.237 కోట్లు విడుదల చేయడం ప్రాజెక్టును పూర్తి చేయడంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో నిలిపేందుకు మంత్రి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారని చైతన్య కుమార్ తెలిపారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థుల కోసం యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ, తంగళ్లపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.హుస్నాబాద్--కరీంనగర్, అక్కన్నపేట--హుస్నాబాద్ ఫోర్‌లేన్ రహదారులు, కొత్తచెరువు--పల్లెచెరువు పునరుద్ధరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తదితర అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయని వివరించారు.నియోజకవర్గంలోని గ్రామాల్లో పేదల కోసం నిర్మిస్తున్న సుమారు 3,500 ఇందిరమ్మ ఇళ్లు మాజీ ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని చైతన్య కుమార్ ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటిని చూసి ఓర్వలేకనే సతీష్ బాబు విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు సాగుతున్నారని చైతన్య కుమార్ అన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళ కి నైనిష ఫౌండేషన్ ఆర్థిక సాయం.

•భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఆగస్టు 17 (జనసముద్రం న్యూస్):



పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలంలోని కమలాపురం గ్రామం కి చెందిన పిల్లల పుల్లమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితి చాలా దీనస్థితిలో ఉంది.తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో , దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది. పిల్లల పుల్లమ్మ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆమె దయనీయ పరిస్థితిని తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి, పిల్లల పుల్లమ్మ కి రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నైనిష ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫౌండర్ మట్టపల్లి సాగర్ యాదవ్, జర్నలిస్ట్ పోదిల వీరబాబు, అడ్వకేట్ ఈర్ల రాము, జర్నలిస్ట్ మిట్టపల్లి గోపి, ఎండి గౌస్ పాషా, బానోతు రమేష్ , బి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పొలం పనుల్లోనూ ఇందిరమ్మ చీర కట్టుకుని మహిళ సందడి

ఎల్కతుర్తి, ఆగస్టు 17 (జనసముద్రం):

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై మహిళలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన మహిళ నరిగే రమాదేవి తెలిపారు. ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ చీరను కట్టుకుని పొలం పనులు చేసుకుంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వం నుంచి చీర అందిన వెంటనే ఎంతో ఇష్టంగా కట్టుకున్నానని, రోజువారీ పనుల్లోనూ దానినే వినియోగిస్తున్నానని రమాదేవి తెలిపారు. ఇందిరమ్మ చీర నాణ్యత బాగుందని, మహిళలకు ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు.మహిళలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు



ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రమాదేవి అన్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నుంచి ఇందిరమ్మ చీర వరకు పలు పథకాలు మహిళలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.గతంలో అందించిన చీరలతో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీర నాణ్యత మెరుగ్గా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.కట్టుకోవడానికి, రోజువారీ పనులు చేసుకోవడానికి అనుకూలంగా ఉందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ రమాదేవి పొలం పనులు చేస్తూ ఇందిరమ్మ చీర ధరించి కనిపించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయనడానికి ఇదే నిదర్శనమని స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

ఇంద్రానగర్ వద్ద వరుస ప్రమాదాలు.. శాశ్వత పరిష్కారం ఏదీ?

•అధికారులు మేల్కొని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి: రాజీవ్ గాంధీ

ఎల్కతుర్తి, ఆగస్టు 17 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రానగర్ గ్రామం సమీపంలో సిద్దిపేట--హనుమకొండ ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందడంపై గ్రామస్థుడు రాజీవ్ గాంధీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇంద్రానగర్ సమీపంలో గత రెండు, మూడు నెలలుగా వరుసగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రధాన రహదారిపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఆదివారం జరిగిన ప్రమాదంలో ఓ వృద్ధుడు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మరో ప్రాణం పోయే వరకు అధికారులు వేచి చూడకుండా తక్షణమే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇంద్రానగర్ గ్రామం సమీపంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



చేయాలని, ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో రోడ్డు మార్కింగ్, రాత్రివేళల్లో తగిన వెలుతురు సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడం అధికారుల బాధ్యత అని రాజీవ్ గాంధీ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ప్రమాదాలు జరగకముందే అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ఇంద్రానగర్ వద్ద ఇకపై మరో ప్రాణం బలికాకుండా తక్షణమే రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

శ్రావణమాసం తొలి సోమవారం పశుపతినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు

•పూజలలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్

ఎల్కతుర్తి, ఆగస్టు 17 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ శివాలయంలో శ్రావణమాసం తొలి సోమవారం, నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే సోమవారం అత్యంత విశిష్టమైనదని, అందులోనూ నాగుల పంచమి పర్వదినం రావడం మరింత విశేషమని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన జంట నాగేంద్ర స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించడంతో పాటు, శ్రీ పశుపతినాథ స్వామివారికి రుద్రాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా




నిర్వహించినట్లు వివరించారు.పూజా కార్యక్రమాల సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.నాగేంద్ర స్వామికి పంచామృతంతో అభిషేకం చేసి పూజలు చేయడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రావణమాసంలో స్వామివారిని దర్శించుకోవడం, అభిషేకాలు నిర్వహించడం, నాగేంద్ర స్వామికి పూజలు చేయడం ద్వారా శు భఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తూ పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు క్రమపద్ధతిలో స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణలు, భక్తుల పూజలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజిభవన ఋషి, రామారావు, రాజేశ్వర్ రావు, రమేష్, అనంతరములు, చంద్రమౌళి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ పొనగంటి



శ్వేతా శ్రీనివాస్, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడంతో భక్తులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

40 రోజులైనా ఆర్ టీ ఐ సమాచారం ఇవ్వలేదు.. ప్రజావాణిలో శ్రీకాంత్ గుప్తా ఫిర్యాదు


Citizen Copy

GOVERNMENT OF TELANGANA

Kadthal Mandal Prajavani Acknowledgment

Grievance ID: DRANG1708260038 Grievance Date: 17-AUG-2026

Citizen Name: SRIKANTH GUPTHA Mobile No.: 9032228148

Gist of Grievance: Information asked under RTI act but since 1 month information not provided by concerned officer

Your Grievance has been forwarded to the Mandal Education Office - Kadthal for its solution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required.

"You can track the status using the above grievance id on the Prajavani portal (prajavani.telangana.gov.in)."

కడ్తాల్ (ఆగస్టు 17)జనసముద్రం

కడ్తాల్ ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా ఫిర్యాదు చేశారు. ఎమ్ఈఓ పరిధిలోని పీఎం శ్రీ పాఠశాలకు సంబంధించిన సమాచారాన్ని కోరుతూ ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేసి 40 రోజులు గడిచినా, సంబంధిత పి ఐ ఓ ఇప్పటివరకు సమాచారం అందించలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆర్ టీ ఐ చట్టం ప్రకారం నిర్ణీత గడువులో సమాచారం అందించాల్సి ఉన్నప్పటికీ, తన దరఖాస్తుపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు శ్రీకాంత్ గుప్తా తెలిపారు.

పి ఎమ్ శ్రీ పాఠశాలకు సంబంధించిన నిధులు, వాటి వినియోగం, అభివృద్ధి పనులు తదితర అంశాల్లో



పారదర్శకత కోసం తాను సమాచారాన్ని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్ టీ ఐ దరఖాస్తుపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని సమాచారం అందించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని ప్రజావాణిలో కోరారు.

రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 17, 2026:

రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి నీటిపారుదల శాఖ ఎస్.ఈ. విష్ణు ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం, భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌తో పాటు రానున్న రబీ సీజన్‌లోనూ నీటి లభ్యత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని మొదటి ప్రాధాన్యతగా త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని, గొల??లవాగు ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులలోనూ వరి సాగుకు అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలిపారు. వరి పంటకు ఒక ఎకరాకు అవసరమయ్యే నీటితో సమానమయ్యే నీటిని వినియోగించి సుమారు 3 నుంచి 4 ఎకరాలలో



ఆరు తడి పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులు వరి నాట్లు వేస్తే పంటకు అవసరమైన నీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో పంట ఎండిపోయే ప్రమాదం, దిగుబడి తగ్గడం, ధాన్యం నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నీటి కొరత కారణంగా వరి గింజ పరిమాణం తగ్గి, దిగుబడి తగ్గడంతో పాటు పంటను మార్కెట్‌లో విక్రయించడంలోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు ఎంచుకోవాలని, ఈ పంటలకు అవసరమైన మేరకు నీటిని అందించగలిగే అవకాశం ఉన్నందున పంటలు విజయవంతంగా సాగయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన విత్తనాలను కూడా అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు తదితర పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తోందని, మొక్కజొన్నకు బహిరంగ మార్కెట్‌లో గరిష్ట మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జూన్ 1వ తేదీ నుంచే

రైతులకు పంటల ఎంపికపై అవగాహన కల్పిస్తున్నామని, అయినప్పటికీ కొంతమంది రైతులు వరి సాగు చేయాలని నిర్ణయిస్తే భవిష్యత్తులో నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. భూగర్భ జలమట్టాలు తగ్గిన నేపథ్యంలో బోర్లపై ఆధారపడే రైతులు సైతం నీటి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులు పరిస్థితులను అంచనా వేసి నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత నీటి పరిస్థితులపై రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించడంలో మీడియా సంస్థలు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో నీటి లభ్యత, వర్షపాతం విషయంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం అవసరమని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించాలంటే వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వరి సాగు చేసి నీటి కొరతతో పంట నష్టపోయే కంటే మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. రైతులు నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, సాగునీటి శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ శ్రావణి ల నిశ్చితార్థ వేడుకలు

జనసముద్రం న్యూస్, కోహెడ, ఆగస్టు 17: (కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త మ్యాకాల రజినీకాంత్ రెడ్డి- సువర్ణలత దంపతుల కూతురు శ్రావణి,కోహెడ గ్రామానికి చెందిన మండల వెంకటరెడ్డి- రమాదేవి కుమారుడు సాయి గణేష్ రెడ్డి తో నిశ్చితార్థం సోమవారం వైభవంగా జరిగింది.

కోహెడ లక్ష్మీ గార్డెన్ ఏసి కన్వెన్షన్ హాల్ లో నిశ్చితార్థం వేడుకలు జరపకుంటున్న శ్రావణి-సాయి గణేష్ రెడ్డి తర్వాత వేదోక్త పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిధులు ఆశీర్వదించారు. ఇరువురి కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులు బంధువర్గము మిత్రులు సన్నిహితులు హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన సౌత్ జోన్ రైల్వేబోర్డు మెంబర్ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, మండల పార్టీ అధ్యక్షుడు జాలిగం రమేష్, బిజెపి సర్పంచ్ లు మ్యాకాల స్వర్ణలతసురేందర్ రెడ్డి,పకీడే సంపత్, కాతాం ఆమూల్యరాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ నాయకులు పెర్యాల సాగర్ రావు, గుగ్గిళ్ల శ్రీనివాస్, అన్నాడి లక్ష్మారెడ్డి, తూటి బాపురెడ్డి,పిల్లి నర్సయ్య, ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శెట్టి సుధాకర్, న్యాయవాది యాల్లా శ్రీనివాస్ రెడ్డి, చింతల రాజిరెడ్డి,గోవిందు సాగర్,ప్రెస్ రిపోర్టర్స్ పున్నం రాజు, కోహెడ ప్రసాదరావు, హరీష్, ప్రశాంత్, జితేందర్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సర్వర్ తదితరులున్నారు.

మౌలాలిలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 17

మౌలాలిలోని హనుమాన్ నగర్‌లో 186వ డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలను సమర్పించారు. ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, యువత, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

సెప్టెంబర్లో విద్యార్థులకు యూనిఫార్మ్స్ సిద్ధం: ఏపిఎం విజయ .

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్లో ప్రభుత్వం నుండి వచ్చిన యూనిఫాం క్లాత్ ను సోమవారం నాడు ఇందిరా క్రాంతి పథం సంఘ సభ్యులకు ఐకేపీ ఏపీఎం ఊటుకూరి విజయ, మండల విద్యాశాఖాధికారి కొమరం నాగయ్య అందజేశారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా సంఘంలోని టైలర్స్ చే యూనిఫాంలు కుట్టించి



విద్యార్థులకు అందేలా సిద్ధం చేస్తామని ఏపీఎం తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫార్మ్స్ తయారీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా యూనిఫార్మ్స్ సిద్ధం చేసి సంబంధిత విద్యార్థులకు సకాలంలో యూనిఫార్మ్స్ అందించడమే లక్ష్యంగా పనులను పర్యవేక్షిస్తున్నామని ఆమె తెలిపారు.సంఘంలోని టైలర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో యునిఫార్మ్ ను కుట్టి సిద్ధం చేయాలన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొనాలి.. ఎల్కతుర్తి--దామెర రహదారికి మరమ్మతులు చేయాలి

•బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి, ఆగస్టు 17 (జనసముద్రం):

ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట హైవేకు అనుసంధానంగా ఉన్న చింతలపల్లి--దామెర--సోమదేవరపల్లి--ధర్మసాగర్ రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు.ఎల్కతుర్తి సర్కిల్ వద్ద గత నాలుగు నెలలుగా రహదారి బురదమయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.వర్షం పడిన ప్రతిసారీ రహదారిపై పరిస్థితి మరింత దారుణంగా మారుతోందన్నారు. ఒకవైపు హైవే నిర్మాణ పనుల్లో భాగంగా తీసిన నాలా, మరోవైపు గుంతలతో కూడిన రహదారి కారణంగా వాహనదారులు, పాదచారులు బురద నీటిలోనే ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు.అత్యవసర పనుల కోసం వెళ్లే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి--దామెర రహదారిలోని గుంతల్లో బురదలో నాట్లు వేసి వినూత్న నిరసన



చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, నాలుగు నెలలుగా ప్రజలు రహదారి కోసం ఇబ్బందులు పడుతున్నా ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. వర్షం వచ్చినప్పుడు వాహనాలు వెళ్లడం, ప్రజలు నడవడం నరకయాతనగా మారుతోందని పేర్కొన్నారు.

శంకుస్థాపనలు కాదు.. రహదారి మరమ్మతులు కావాలి

ఎల్కతుర్తి అభివృద్ధి పేరుతో శంకుస్థాపనలు, కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాకుండా ప్రజలు నిత్యం ఉపయోగించే రహదారులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించి ఎల్కతుర్తి--దామెర రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. బీజేపీ మండల ప్రభారీ లక్కిరెడ్డి తిరుమల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలు బురద నీటిలో ఇంకెన్నాళ్లు ప్రయాణించాలంటూ ప్రశ్నించారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఆనికుమార్, చిదిరాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కడారి ప్రసాద్, కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా కార్యదర్శి సామల సురేష్ రెడ్డి, మండల కార్యదర్శులు మాటూరి విద్యాసాగర్, కోడం రమేష్, చిర్ర శ్రీనివాస్, గణేష్ శ్రీనివాస్, కోశాధికారి హింగేదేవరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి సంపత్ రావు, దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం నాగరాజు, వివిధ మోర్చాల అధ్యక్షులు ఘనబోయిన నాగరాజు, పోలు నరేష్, నాంపల్లి మమత, సీనియర్ నాయకులు ముషీకే వెంకటేష్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీవర్ధన్, పల్లెపాటి మధుకర్, పెరుగు మధు, నంపెల్లి అశోక్, ఠాగూర్ శ్యాంసింగ్, సంపత్ రావు, సింగనబోయిన రాజు, సల్వాల కిరణ్, బీట్ల లింగన్న, మాచర్ల తిరుపతి, సాతురి ప్రభాకర్, వడ్లకొండ రాజు, శుభవర్ధన్, కపివర్ధన్, మడిపల్లి కొమురయ్య, రాజేందర్, చేరాల రంజిత్, సూర్యనారాయణ, జి. శ్రీనివాస్, గూడెల్లి దశరథం తదితరులు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్

ఆగస్టు 17

మల్కాజిగిరి: మాజీ ఎమ్మెల్సీ, అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఈ నెల 19వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు బోయిగూడ ముదిరాజ్



భవన్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మల్కాజిగిరి నియోజకవర్గ అధ్యక్షులు, జాతీయ బీసీ మహాసభ మేధ్చల్--మల్కాజిగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈట లక్ష్మీనారాయణ ముదిరాజ్ తెలిపారు.

ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మల్కాజిగిరి బీజేపీ నిరసన

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్

ఆగస్టు 17

మల్కాజిగిరి ప్రజా సమస్యల పరిష్కారంలో జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మల్కాజిగిరి బీజేపీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా నిరసన తెలిపిన బీజేపీ నాయకులు, అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మల్కాజిగిరి పరిధిలో గుంతలమయమైన రహదారులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ పనుల్లో జాప్యం కారణంగా



కాలనీల్లో దుర్వాసన వ్యాపిస్తోందని నాయకులు ఆరోపించారు. పలు ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగకపోవడం, చెత్త నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రత్యేకంగా సఫిల్‌గూడ బండ చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోవడంతో దోమల బెడద తీవ్రంగా మారిందని మాజీ కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తక్షణమే తొలగించి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్‌ను డిమాండ్ చేశారు.ప్రజల నుంచి వివిధ పన్నులు, రుసుముల రూపంలో ఆదాయం సమకూరుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని బీజేపీ నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, శ్రవణ్, సునీత యాదవ్, వసంశెట్టి శ్రీనివాస్, బాలచందర్ గౌడ్, బక్క నాగరాజు, ప్రభు గుప్తా, సాయిబాబా, కిరణ్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను కొనసాగించాలి : పగడాల సతీష్ రెడ్డి.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి ,ఆగస్టు 17.

పేద మధ్యతరగతి కుటుంబాలలోని ఆడబిడ్డల కళ్యాణం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని మండల బి ఆర్ ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్ నందు ధర్నా కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసా కు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ఉద్దేశపూర్వకంగా ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. పేద ,నిరుపేద , మధ్యతరగతి కుటుంబాల లోని ఆడబిడ్డల పెళ్లిళ్లు



కుటుంబ సభ్యులకు భారం కాకూడదని సదుద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 లో ఈ బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టి పగడ్బందీగా అమలు చేశారని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి తో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, బంగారం సంగతి దేవుడెరుగు ఉన్న పథకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

•బీసీలకు ఉచిత కుట్టు మిషన్లు, దివ్యాంగుల పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి

•మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెట్టి లక్ష్మణ్ పిలుపు

మెట్‌పల్లి జనసముద్రం న్యూస్ ప్రతినిధి: ముక్కెర సతీష్ కుమార్ (ఎడిటర్) ఆగస్టు 17:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పట్టణ ప్రజలు, అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లిజెట్టి లక్ష్మణ్‌లి కోరారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ లిజువ్వాడి నర్సింగరావులి ఆదేశాల మేరకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన బీసీ వర్గాల మహిళలు ఉచిత కుట్టు మిషన్లలి కోసం, అలాగే దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన వారు ఆసరా దివ్యాంగుల పింఛన్లలి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పథకాల దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఉంటే పట్టణ ప్రజలకు సహాయం చేసేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని జెట్టి లక్ష్మణ్ తెలిపారు. ప్రజల సేవకే తమ నాయకుడు జువ్వాడి నర్సింగరావు తనకు ఈ బాధ్యతలను అప్పగించారని, పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చినా, ప్రభుత్వ పథకాల సమాచారం కావాలన్నా తనను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సదా మీ సేవలో
జెట్టి లక్ష్మణ్
ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ
మెట్‌పల్లి పట్టణం
ఫోన్: 91 91776 24321

ప్రజావాణి కార్యక్రమంలో 11 దరఖాస్తుల స్వీకరణ.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రజల నుంచి సమస్యలతో కూడిన 11 వినతిపత్రాలను స్వీకరించడం జరిగినదని ఎంపీడీవో సంకీర్త్ తెలిపారు. రెవిన్యూ శాఖ 5, విద్యుత్ శాఖ 2, గృహ నిర్మాణ శాఖ 2, పంచాయతీరాజ్ శాఖ 1, వైద్య శాఖ 1 కి సంబంధించిన వినతి పత్రాలను మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో అందజేయడం జరిగిందని, ప్రజావాణిలో వచ్చిన 11 దరఖాస్తులను సంబంధిత



శాఖ అధికారులకు పంపించి ఆన్లైన్ చేసినట్లుగా ఆయన తెలియజేశారు. దరఖాస్తు దారు ప్రజావాణిలో ఇచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్ స్టేటస్ చరవాణి ద్వారా సైతం చెక్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వినతిని పరిశీలించి సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

ప్రతి కుటుంబంలో ఒకరూ ఉద్యోగై ఉండాలనేదే తన సంకల్పం

•సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో .సోమవారం తుక్కుగూడ లో ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్ -- ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగం గానీ , ప్రైవేట్ ఉద్యోగం గానీ ఏదో ఒక ఉద్యోగం చేస్తూ కుటుంబంలో ఆర్థిక స్థిరత్వాన్ని పొందాలన్నారు. యువతకు ఉపాధి కల్పించడం,



వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

మాలాంటి ఎంతో మంది యువత ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ మాకు తోడ్పాటునందిస్తున్నందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.యువత ఎల్లవేళలా ఋణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా సమాజానికి అభివృద్ధి" అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూ కు ఆమనగల్ మండలం నుండి ఎనిమిది (8)మంది , తలకొండపల్లి మండలం నుండి ముగ్గురు (3), వెల్దండ మండలం నుండి (11) మంది నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 22 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు

ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర, శ్రీనివాస్ మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, చంద్రశేఖర్ ఇంటర్వ్యూ కు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

విద్యార్థులకు డైరీలు అందజేసిన సర్పంచ్

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగష్టు 17





ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ విద్యార్థులకు రూ.8 వేల విలువైన విద్యార్థి డైరీలను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

అదేవిధంగా ఏడో తరగతి వరకు ఇదే పాఠశాలలో కలిసి చదువుకున్న రాచర్ల గొల్లపల్లి గ్రామ పూర్వ విద్యార్థులు 'యూపీఎస్ మిత్రులు'గా ఏర్పడి, రాచర్ల గొల్లపల్లి బాల్యమిత్ర ఫౌండేషన్ పేరుతో గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలోని స్టేజీపై షెడ్ నిర్మాణానికి ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి, నిర్మాణాన్ని తమ సొంత ఖర్చులతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని సహేదాకు గ్రామ వార్డు సభ్యుడు ఆకుల రామచంద్రం రూ.5,116 విలువైన చెక్కును అందజేసి అభినందించారు.పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బాల్యమిత్ర ఫౌండేషన్ సభ్యులు, వార్డు సభ్యుడు ఆకుల రామచంద్రంలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మురళీధర్, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జనగామ రమ, సభ్యులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు

ఆ పరీక్షలన్నీ రద్దు.. ఝార్ఖండ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం

ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనలతో ఝార్ఖండ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. లఖ్‌నవూకు చెందిన ఔట్ సోర్సింగ్ సంస్థ టీడీపీఎల్ (ఖ= డేటా ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్) 2014 నుంచి నిర్వహించిన అన్ని పరీక్షలను రద్దు చేస్తున్నట్లు సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. పరీక్షల్లో అక్రమాలపై విద్యార్థుల ఆందోళనల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే, ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్-కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షను సైతం రద్దు చేయాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు.

2014 నుంచి జరిగిన చిన్న, పెద్ద తప్పులన్నింటినీ పైనా దర్యాప్తు చేస్తామన్నారు. 2014 నుంచి జరిగిన అన్ని నియామక పరీక్షలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని తెలిపారు. పరీక్షల్లో సంస్కరణల కోసం కమిటీని ఏర్పాటు చేస్తామన్న ఆయన.. దీనికి సీనియర్ ఐఏఎస్ అధికారి అమితాబ్ కౌశల్ సారథ్యం వహిస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో పరీక్షల కుంభకోణంలో పలు కంపెనీల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. గనులు, ఖనిజాల సవరణ బిల్లుపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 17, 2026:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం క్యాతనపల్లి లోని గాంధీనగర్ కు చెందిన లింగంపల్లి లక్ష్మి తాము దినసరి కూలీగా పని చేసుకుంటూ జీవిస్తున్నామని, రెండు పడక గదుల ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన మొగిలి మల్లయ్య తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తన అన్నదమ్ములు





దౌర్జన్యంగా ఆక్రమించుకొని బెదిరిస్తున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం మాల గురుజాల గ్రామ సర్పంచ్ పెద్దబోయిన శ్యామలత తమ గ్రామ రైతులకు పంటల సాగు కొరకు మత్తడి మరమ్మత్తులకు తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గవ్వల రాజమణి, పెరుగు తిరుపతి లు తమకు గల పట్టా భూమిలో సాగు కొరకు ఉచిత విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని ఆండాళమ్మ కాలనీకి చెందిన ఓరుగంటి నరసమ్మ తమ ఇంటి పక్కన డంపింగ్ యార్డ్ ఉండడంతో దోమలు, ఈగలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, డంపింగ్ యార్డ్ తొలగించి తగు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన భాగ్యలక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జైపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా సుర సంజయ్ నియామకం,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 17, 2026:

జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రామారావు పేట గ్రామానికి చెందిన సుర సంజయ్ ని నియమించినట్టు జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జైపూర్ మండల అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, ఆదేశాల మేరకు సూర సంజయ్ ని జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ



కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల రవి గౌడ్, సర్పంచులు పులి రాజశేఖర్, గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు డేగ నగేష్, మహమ్మద్ ఇలియాజుద్దీన్, చీర్ల, శశిధర్ యాదవ్, కాసిపేట సతీష్ కుమార్, కురుమ కాసు బీరయ్య, బొద్దున రాజు, అమర కొండ శివయ్య పాల్గొన్నారు

కీసరలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా...

కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డి :



బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను నిలిపివేస్తున్నందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్ ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్ ఆధ్వర్యంలో కీసరలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమము నందు కీసర గ్రామ మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి గ కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శీలం శ్రీనివాస్ మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రాగుల రమేష్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్ ఉప అధ్యక్షులు సుమన్ బన్నీ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ యువత అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్ హరి గౌడ్ మరియు రాజలింగం ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు!

డీఎస్సీ అభ్యర్థి కష్టాలను తెలుసుకొని అసెంబ్లీలో ప్రస్తావించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 17

సోమవారం అసెంబ్లీలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ... నియోజకవర్గంలో డీఎస్సీ అభ్యర్థులు పడిన కష్టాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో జరుగుతున్న డీఎస్సీ ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో... అసలు నిజంగా డీఎస్సీ సాధించిన అభ్యర్థుల అభిప్రాయాలు, వారు పడిన కష్టాలను తెలుసుకోవడానికి తాను నేరుగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించినట్లు తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా తాడేపల్లి వెంకటేశ్వరరావు అనే అభ్యర్థి పడిన ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకున్న వైనాన్ని వివరించారు. వెంకటేశ్వరరావు 2018 డీఎస్సీలో కేవలం అర్ధ మార్కుతో ఉద్యోగం కోల్పోయారు. అప్పటి నుంచి 2019, 2020, 2021, 2022 సంవత్సరాలలో నోటిఫికేషన్ వస్తుందని ఎన్నో ఆశలతో ఎదురు



అసెంబ్లీలో మాట్లాడుతున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు.

చూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. ఆ నోటిఫికేషన్ ద్వారా వెంకటేశ్వరరావు ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం ఆయన భార్య ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా, ఆయన ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి మూడు నెలల చిన్నపాప కూడా ఉంది.

రాత్రి సమయంలో నర్సుగా భార్య డ్యూటీకి వెళితే, పగటిపూట ఈయన ప్రైవేట్ స్కూల్‌కు వెళ్లి పాఠాలు చెబుతూ, సాయంత్రం తిరిగి వచ్చాక రాత్రి నిద్రపోకుండా పాపను చూసుకుంటూ ఎంతో కష్టపడి చదువుకున్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా పట్టువదలకుండా చదివి ఆయన ఉద్యోగం సాధించారు.

ఈ సందర్భంగా 2018లో అర్ధ మార్కుతో ఉద్యోగం కోల్పోయిన వెంకటేశ్వరరావు తన కుటుంబాన్ని గట్టెక్కించడానికి పడిన కష్టాన్ని చూసి తన కళ్లలో నీళ్లు తిరిగాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు నడిరోడ్డుపై పడి ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అప్పట్లో వారు పడిన వేదనను తాను ప్రత్యక్షంగా చూశానని శాసనసభలో వెల్లడించారు.

కొండగట్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం...





జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా ఆగస్టు 17

కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుండి నిజామాబాద్ వెళ్తున్న క్రమంలో కొండగట్టు వద్ద ఎదురుగా వస్తున్న లారీ నీ ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం జరిగింది..

ఈ ప్రమాదంలో 5 గురు తీవ్రంగా గాయాలుకగా 20 మంది స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన స్థానికులు 108 కు ఫోన్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ లో క్షతగాత్రులను వెంటనే జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

2026--27 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలల ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు,

• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 17, 2026:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న 9 గురుకుల పాఠశాలలలో 2026--27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్/సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 5 బాలుర గురుకుల పాఠశాలలు, 4 బాలికల గురుకుల పాఠశాలలలో ఈ నెల 20వ తేదీ నాటికి వివిధ కమ్యూనిటీ/క్యాస్ట్ కేటగిరీలలో అందుబాటులో ఉండే ఖాళీల ఆధారంగా అదే రోజు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. ఐ+ జజు/దీఐ జజు--2026 ప్రవేశ పరీక్షకు హాజరైన బాలబాలికలు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఆర్ఫన్, సెమీ-ఆర్ఫన్ బాలబాలికలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన బాలబాలికలు ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల లోపు నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో స్వయంగా హాజరై దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత మెరిట్ జాబితా రూపొందించబడుతుందని, అనంతరం జిల్లాలోని 9 గురుకుల పాఠశాలలలోని 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు వివిధ కమ్యూనిటీ/క్యాస్ట్ కేటగిరీలలో అందుబాటులో ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిటీకి చెందిన ఆర్ఫన్, సెమీ-ఆర్ఫన్ విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించిన అనంతరం, మిగిలిన ఖాళీలను ఐ+ జజు/దీఐ జజు--2026 ర్యాంక్ కార్డులోని మెరిట్ క్రమం ఆధారంగా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఐ+ జజు/దీఐ జజు--2026 ర్యాంక్ కార్డు, కులం/కమ్యూనిటీ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆర్ఫన్, సెమీ-ఆర్ఫన్ కు సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలు జత చేయాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మండల కేంద్రంలోనే 108 అంబులెన్సు ఉండాలి : సామాజిక కార్యకర్త కోడిరెక్కల సాయికుమార్.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 17.




పినపాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి కేటాయించిన 108 అంబులెన్స్ ఆసుపత్రి పరిధిలో కాకుండా ఎక్కడ ఉంటుందో తెలియనిపరిస్థితి లో ఉందన్నారు సామాజిక కార్యకర్త కోడిరెక్కల సాయికుమార్. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్సు ను ఉంచినట్లయితే అన్ని గ్రామాలకు సరైన దూరంలో ఉంటుందన్నారు. మండల కేంద్రానికి దూరంగా ఉంచడం వలన అత్యవసర సమయాల్లో సేవలందించాల్సిన 108 అంబులెన్స్ సమయానికి చేరుకోక ప్రజలు మరణించిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఈ విషయమై సోమవారం మండలకేంద్రంలో జరిగిన ప్రజావాణిలో పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో పలుమార్లు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అధికారులు ఇప్పటికైనా స్పందించి అంబులెన్సు పినపాక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచేవిధంగా చర్యలు చేపడతారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా నాగుల పంచమి వేడుకలు

జనసముద్రం న్యూస్, కోహెడ ,ఆగస్టు 17 : (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో నాగుల పంచమి వేడుకలు సోమవారం ఘనంగా వైభవంగా జరిగాయి. ప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ పంచమి రోజున నాగుల పంచమి వేడుకలను జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ పండుగ రోజున నాగదేవతకు ఆవు పాలు పోసి అరటి పండ్లు చలివిడి నివేదన చేయడం ఆచారంగా వస్తుంది. ఉదయాన్నే మహిళలు దేవాలయాల వద్ద పూజాదికాలు నిర్వహించుకునేందుకు వెళ్లి



నాగదేవత పూజలను ప్రత్యేకంగా నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల్లోని పాముల పుట్టల వద్ద నాగదేవత విగ్రహాల వద్ద ఆవు పాలు పోసి పూజాదికాలు నిర్వహించారు. కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి మరియు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి హరిహర క్షేత్రంలోని జంటనాగల విగ్రహానికి ఆవు పాలు పోసి పూజలు నిర్వహించారు. శ్రావణ సోమవార పర్వదినం కూడా కావడంతో శ్రీ సీతారాములకు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వాముల వారికి అభిషేకాదులు నిర్వహించారు. అలాగే స్థానిక మల్లికార్జున స్వామి దేవాలయంలో పురాతనమైన నాగదేవత విగ్రహం పాముల పుట్టకు ఆవు పాలు పోసి మహిళలు మొక్కులు చెల్లించకున్నారు. పిల్లాపాపలను కుటుంబ సభ్యులను చల్లగా చూడాలంటూ నాగదేవతను వేడుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠాలతో గ్రామీణులు అత్యంత పవిత్రంగా కొలిచే నాగదేవత ఆరాధన, నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.

సత్య సాయి విద్యా విహార్ కు డిజిటల్ గోడ గడియారం బహుకరణ

జనసముద్రం న్యూస్, మాచర్ల, ఆగష్టు 17;



మాచర్ల పట్టణంలోని స్థానిక సత్యసాయి విద్యా విహార్ పాఠశాలకు అల్లం రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిజిటల్ గోడ గడియారాన్ని ట్రస్ట్ చైర్మన్ అల్లం కోటిరెడ్డి పాఠశాల హెచ్ఎం వై.రమాదేవి కు అందజేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో డిజిటల్ గోడ గడియారాన్ని అందజేసి పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మాచర్లలో సత్యసాయి విద్యా విహార్ ఫ్రీ ఎడ్యుకేషన్ పాఠశాల ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందిస్తున్న పాఠశాల యజమాని అల్లం కోటిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

నా చేపల చెరువుకు గ్రామస్తులు భారీ యంత్రంతో గండి కట్టారు

కొండేటి దాసు ఆరోపణ

మొగల్తూరు ఆగష్టు 17 జనసముద్రం ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం జిల్లెడుతిప్ప గ్రామంలోని స్మశానం సమీపంలో గల తన చేపల చెరువుకు కొంతమంది గ్రామస్తులు భారీ యంత్రంతో గండి కొట్టారని కొండేటి దాసు ఆరోపించారు. పిజిఆర్ఎస్లో పెట్టిన ఫిర్యాదు అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నప్పటికీ సంఘస్తులు చర్యలు వాటికి విరుద్ధంగా ఉన్నాయని



కొండేటి దాసు తెలియజేశాడు. తనకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా చెరువు గట్టును జేసీబీ సహాయంతో ధ్వంసం చేశారని, దీనివల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని దాసు వాపోయారు. ఘటనపై సంబంధిత అధికారులకు



ఫిర్యాదు చేసామని అధికారులు వెంటనే స్పందించి ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొండేటి దాసు డిమాండ్ చేశారు. తనకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలని కూడా ఆయన కోరారు.

నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయింపునకు అనుమతి లేదు

అసెంబ్లీలో స్పష్టత ఇచ్చిన మంత్రి నారాయణఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రశ్నకు సమాధానం

నెల్లూరు, ఆగస్టు 17 జనసముద్రం జిల్లా ప్రతినిధి.

అమరావతిలో అమలులో ఉన్న భూకేటాయింపు నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు భూములు కేటాయించే అవకాశం లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు అమరావతిలో భూమి కేటాయింపు అంశంపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి సమాధానం ఇచ్చారు.

బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తమ స్టేట్ ఆఫీస్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం అమరావతిలో ఐదు ఎకరాల భూమిని కోరుతూ సీఆర్డీఏకు దరఖాస్తు చేసిందని మంత్రి తెలిపారు. అయితే అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆ భూమిని కేటాయించే అవకాశం లేకపోవడంతో అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టు 2024 నవంబర్ 25న ఇచ్చిన ఆదేశాల ఆధారంగా అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించిన రూల్స్, రెగ్యులేషన్స్ రూపొందించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. భూముల కేటాయింపునకు సంబంధించి ఆరు రకాల మోడల్స్‌తో రూల్స్, ఐదు రకాల మోడల్స్‌తో రెగ్యులేషన్స్ రూపొందించామని వివరించారు. ఈ రూల్స్, రెగ్యులేషన్స్ ఆధారంగానే అమరావతిలో భూముల కేటాయింపు జరుగుతోందన్నారు.

2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 228లోని అమరావతి భూకేటాయింపు నియమావళి రూల్ 5 ప్రకారం బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించే అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా 2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 229లోని అమరావతి భూకేటాయింపు నిబంధనావళి క్లాజ్ 6.5 ప్రకారం కూడా భూమి కేటాయింపు సాధ్యం కాదని తెలిపారు.ఆయా నిబంధనల ప్రకారం నామినేషన్ లేదా దరఖాస్తు ప్రాతిపదికన ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయించేందుకు అనుమతి లేదని మంత్రి పేర్కొన్నారు. అందువల్ల నిబంధనలకు అనుగుణంగానే బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై మంత్రిగత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగా కాంట్రాక్టర్లకు దాదాపు రూ.3 వేల కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఫైనాన్స్ శాఖ ఇప్పటికే మెజారిటీ పెండింగ్ బిల్లులను చెల్లించిందని మంత్రి తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వీలైనంత త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.మిగిలిన బిల్లుల విషయంలో ఫైనాన్షియల్ ఫీజిబిలిటీని పరిశీలించిన అనంతరం వాటిని కూడా చెల్లించే చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

ఏపీయూడబ్ల్యూజే 70వ వార్షిక దినోత్సవం ఘనంగా నిర్వహణ

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, ఆగష్టు 17:



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే) 70వ వార్షిక దినోత్సవ కార్యక్రమాన్ని వినుకొండ పట్టణంలో ఏపియూడబ్ల్యూజే నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టు మిత్రులందరూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని, జర్నలిస్టుల సమస్యలు మరియు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. అనంతరం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యార్లగడ్డ ఆజాద్, సందు కోటేశ్వరరావు, శ్రీను, రెడ్డి నగేష్, వై.రమేష్, గురవయ్య, యార్లగడ్డ సాయి, కరిముల్లా ఏపియూడబ్ల్యూజే నాయకులు, వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డు లో కొత్త కరెంట్ స్తంభం ఏర్పాటు :

భీమవరపు శ్రీనివాసరావు.






జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, ఆగష్టు 17:

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 19వ వార్డులో పాడైపోయి ఉన్న కరెంట్ ఇనుప స్తంభాన్ని తొలగించి, కొత్త స్తంభం వేయించడం జరిగిందని 88వ బూత్ కన్వీనర్ భీమవరపు శ్రీనివాసరావు తెలిపారు.

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు









జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగష్టు 17:

కరెంట్ తీగలు వేప చెట్టుకు తగులుతూ ప్రమాదానికి సంకేతమిస్తున్న దృశ్యం వెల్దుర్తి మండలం పట్లవీడు పంచాయతీ యర్రబాలెం గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న నారయ్య హోటల్ వద్ద దర్శనమిస్తుంది. పెద్ద ఈదురుగాలులు వీచే సమయంలో వేపచెట్టు కొమ్మలు కరెంట్ తీగలకు తగులుతూ ఉండటం వల్ల ఏ టైం లో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయ పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి, చెట్టు కొమ్మను తొలగించి, ఇక ముందు జరగబోయే ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కుంకుడు చెట్టు కూడా కరెంట్ తీగలకి తగులుతూ, మండ్లి బయన్న ఇంటి ముందు ఉన్న వేప చెట్టు కొమ్మలు కూడా మెయిన్ లైన్ కరెంట్ తీగలకు తగులుతూ గాలి వచ్చినపుడు నిప్పు రవ్వలు వస్తుండటంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. కావున అధికారులు దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

పంచాయతీ పుంతలపై మట్టి మాఫియా కన్ను





-మట్టి మాఫియా దాటికి పంచాయతీ పుంత కనుమరుగు
-ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
-సెటిల్మెంట్ దందాను ప్రేరేపిస్తున్న అధికారులు
-నరసాపురం జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంజేటి దానం ఆరోపణ

మొగల్తూరు ఆగస్టు 17 జనసముద్రం ప్రతినిధి

మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధి ఇంజేటి వారి పాలెం సమీపంలో గల 36 లింకులుగలపంచాయతీ పుంత కనుమరుగయిందని జనసేన పార్టీ నరసాపురం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇంజేటి దానం ఆరోపించారు. గ్రామంలో ప్రజలకు పంచాయతీ చెరువు వద్దకు రాకపోకలకు ఉపయోగపడే పుంతలను నిబంధనలు అతిక్రమించి అక్రమంగా ఇసుక తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారని ఇంజేటి దానం తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపట్టాల్సిన అధికారులు విధులు మరచి మట్టి మాఫియా దారులకు సమాచారం అందించి సెటిల్మెంట్లను ప్రేరేపిస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంచాయతీ పుంతలను పరిరక్షించాలని, అక్రమంగా మట్టి తవ్వకాలు మరియు తరలింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇంజేటి దానం డిమాండ్ చేశారు. మండల అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఈవ్యవహారాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తే ఈ వ్యవహారాన్ని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దృష్టికి తీసుకెళ్తానని ఇంజేటి దానం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారులకు జీతాలు ఇచ్చేది ప్రజా సమస్యలు, ఇబ్బందులు పరిష్కరించడానికే అని సెటిల్మెంట్లు వ్యవహారం ముందుకు నడపడానికి కాదని ఇంజేటి దానం గుర్తు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పుంతలను పునరుద్ధరించి, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు.

నేటినుండి గోలగమూడి వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు



నెల్లూరు, ఆగస్టు 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమము, గొలగమూడి, వెంకటాచలం మండలం, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి ఆరాధన మహోత్సవములు ది. 18.నుండి ది. 24వరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిచే నియమింపబడిన ఆశ్రమ కమిటి ఆధ్వర్యములో జరుపబడును.

ఈ మహోత్సవములకు షుమారు మూడు లక్షల వరకు భక్తులు వచ్చెదరు. భక్తులకు అవసరమగు వసతి నిమిత్తమై 275 గదులు మరియు 50 వేల చదరపు అడుగులు విస్తీర్ణము గల నాలుగు డార్మెటరీలు కలవు. భక్తులకు అవసరమగు అన్ని ప్రదేశములలో మంచినీటి సదుపాయము ఏర్పాటు చేయడమైనది. భక్తులందరికి మధ్యాహ్నము, రాత్రి నిర్ణీత సమయములలో అన్న ప్రసాదము ఏర్పాటు చేయబడును. భక్తులకు ఇబ్బందిలేకుండా సమాధి మందిరమునకు క్యూలైన్ల ద్వారా వచ్చుటకు ఏర్పాట్లు చేయబడినవి. ఆరాధనమహోత్సవములలో ప్రతిరోజు ఉ. 10.00 గం.లకు మరియు రాత్రి గం. 9.00 లకు శ్రీ స్వామి వారి వాహన సేవ మొదలగును. వాహన సేవా కార్యక్రమములలో భజన, కోలాటం కార్యక్రమములు తిరుమల తిరుపతి దేవస్థానముల వారిచే ఏర్పాటు చేయబడినవి. ది. 18. నుండి 22 వరకు ప్రతిరోజు రాత్రి 7.30 గం.లకు నెల్లూరు కళాదీప్తి సంస్థ ఆధ్వర్యములో సాంస్కృతిక కార్యక్రమములు, ది 18, 23, 24 తేదీలలో రాత్రి 9.00 గం.లకు రాష్ట్రస్థాయి కళాకారులచే పౌరాణిక నాటకములు ఏర్పాటు చేయబడినవి. ది 24.08.2026 న ఉదయం 9.00 గం.ల కు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులచే శ్రీ స్వామివారికి పట్టువస్త్రముల సమర్పణ, ఉ. 10.00 గం.లకు స్వామివారికి రధోత్సవము, రా. 8.00 గం.లకు తెప్పమహోత్సవము జరుగుతుంది.

అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి

119 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో 97 పనులు ప్రారంభం 4 ప్రాజెక్టులు పూర్తి
అమరావతికి రూ.41,187.70 కోట్ల రుణ సమీకరణ
ఇప్పటివరకు రూ.12,731.13 కోట్లు ఖర్చు
30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు



నెల్లూరు, ఆగస్టు 17 జనసముద్రం జిల్లా ప్రతినిధి.

అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం అనంతరం వివిధ ప్రాజెక్టుల పురోగతి, నిధుల సమీకరణ, వ్యయం, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు, రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అసెంబ్లీలో కీలక వివరాలను వెల్లడించారు. శాసనసభ్యులు శ్రావణ్‌కుమార్, బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

అమరావతి క్యాపిటల్ సిటీలో ఇప్పటివరకు 119 ప్రధానమౌలికవసతులప్రాజెక్టులు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు. వీటిలో 113 ప్రాజెక్టులకు లెటర్ ఆఫ్ అప్రూవల్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని, వాటిలో 4 ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో 93 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని వివరించారు.

అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణపై మంత్రి మాట్లాడుతూ,వరల్డ్ బ్యాంక్, హడ్కో, నాబార్డ్, ఎంఏ బిఎఫ్ ఐడి ఏపీపీఎఫ్సతదితర సంస్థల ద్వారా మొత్తం రూ.41,187.70 కోట్ల రుణం సమకూర్చుకున్నామని తెలిపారు. 2024 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రూ.12,731.13 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

అమరావతిలో చేపడుతున్న మొత్తం 119 పనులకు సుమారు రూ.66,802 కోట్ల వ్యయం అవుతుందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న 103 పనులకు రూ.58,093 కోట్ల వ్యయం అవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమరావతి నిర్మాణ పనులను నిలిపివేయడం వల్ల నిర్మాణ వ్యయం దాదాపు 25 శాతం పెరిగిందని మంత్రి వివరించారు.

రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపుల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల నుంచి సమీకరించిన భూమికి సంబంధించి 98 శాతం మేర రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ తెలిపారు.మొత్తం 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించడం పూర్తయిందని, ప్రస్తుతం వాటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రైతులకు రూ.2,248.02 కోట్ల మేర కౌలు చెల్లించామని మంత్రి వెల్లడించారు.

29 రాజధాని గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులుఅమరావతిలోని 29 రాజధాని గ్రామాలను క్యాపిటల్ సిటీలోని ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు.

ఈ మేరకు రూ.904 కోట్లతో 29 గ్రామాల్లో రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా తదితర మౌలిక వసతులు కల్పించనున్నట్లు వివరించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను రాజధాని నగర ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

ఈ పనులకు సంబంధించిన టెండర్లను ఆగస్టు 27న ఖరారు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులను వేగంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులు వేగవంతం

రాజధాని గ్రామాల్లో ఆర్‌అండ్‌బీ పరిధిలోని కొన్ని రోడ్ల పనులు కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమేనని మంత్రి నారాయణ తెలిపారు. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి, సంబంధిత అధికారులతో చర్చించినట్లు చెప్పారు.ప్రస్తుతం ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులను వేగవంతం చేశామని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, రాజధాని గ్రామాల్లో సమగ్ర మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

రాజకీయాలకు అతీతంగా 1/70 చట్టం కోసం గళమెత్తాలి- కొయ్యూరు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు ఎస్. అశోక్‌లాల్

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 17



అల్లూరి జిల్లా కొయ్యూరు ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణ విషయంలో,ప్రతీయొక్క ప్రజాప్రతినిధులు ఇకనైనా మౌనం వీడి చట్టసభల్లో ఆదివాసీ గొంతుకను బలంగా వినిపించాలని కొయ్యూరు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు ఎస్. అశోక్‌లాల్ డిమాండ్ చేశారు. ఆదివాసీల ఓట్ల కోసం, రాజకీయ పదవుల కోసం పోటీ పడేప్రతీ ఒక్క నాయకులు, అదే ఆదివాసీల హక్కుల పరిరక్షణ విషయానికి వచ్చేసరికి మౌనం వహించడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు.1/70 చట్టంపై గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఆదివాసీ ప్రజల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు నెలకొన్నాయని తెలిపారు. గతంలో జీవో నంబర్-3 విషయంలో జరిగిన పరిణామాలను గుర్తుచేస్తూ ఇప్పుడు 1/70 చట్టం విషయంలో కూడా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఆదివాసీ జేఏసీలు రోడ్లపై నిరసనలు, ర్యాలీలు, బందులు చేసారరని , ఈ పరినామంలో ప్రజాప్రతినిధులు పోరాటంలో గొంతుకలై నిలవాలని, ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సుప్రీంకోర్టులో ఆదివాసీల తరఫున సమర్థవంతంగా వాదించేందుకు న్యాయవాదిని నియమించడం, న్యాయపరమైన చర్యలు చేపట్టడం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయించేలా ఒత్తిడి తీసుకురావడం వంటి అంశాలపై నాయకులు దృష్టి పెట్టాలని కోరారు.ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తమ రాజకీయ భేదాలను పక్కనపెట్టి, ఒక్కటై జాతి అంతటి కోసం చట్టసభల్లో 1/70 చట్టం పరిరక్షణకు గళమెత్తాలని అశోక్‌లాల్ విజ్ఞప్తి చేశారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అరకు ఎంపీ తనూజారాణి, ఎమ్మెల్యే రేగం మచ్చలింగం, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష, మాజీ గిరిజన సంక్షేమ మంత్రివర్యులు పసుపు లేటి బాల రాజు తదితర ప్రజాప్రతినిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి న్యాయస్థానంలో ఆదివాసీల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని,ఇంతకాలం రాజకీయ పార్టీలలో రకరకాల పదవులు పొందుతున్న నాయకులు అల్లూరి జిల్లా టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, మణి కుమారి, టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, మాజీ జీసీసీ చైర్మెన్ ఏంవివి ప్రసాద్, కొట్టగుల్లి సుబ్బారావు మణి కుమారి,జనసేన పార్టీ నుంచి ఒంపూరు గంగులయ్య బిజెపి పార్టీ నుంచి కూడా కృష్ణారావులు స్పందించి ఉద్యమానికి ఊతమవ్వాలని,ఒకరిపై ఒకరు నిందలు వేసుకొని కాలయాపన చేయడం వల్ల ప్రయోజనం లేదని అన్నారు.అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల్లో పదవులు పొందుతున్న ఆదివాసీ నాయకులు కూడా పరస్పరం విమర్శలు చేసుకోవడం, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం ద్వారా కాలయాపన చేయకుండా ఆదివాసీ చట్టాలు, హక్కుల పరిరక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన, బీజేపీ తదితర పార్టీలకు చెందిన ఆదివాసీ నాయకులందరూ రాజకీయాలకు అతీతంగా ఒకే వేదికపైకి వచ్చి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.“నేను ఆదివాసీ బిడ్డను అని చెప్పుకుని రాజకీయ పదవులు పొందుతూ, ఆదివాసీల చట్టాలు, హక్కులపై మాట్లాడకపోవడం బాధాకరం. ఈ చట్టాలు, హక్కులు లేకపోతే భవిష్యత్తులో ఆదివాసీ ప్రాంతాల్లో సాధారణ వార్డు సభ్యుడి పదవికి కూడా గిరిజనేతరుల ఆధిపత్యం పెరిగే ప్రమాదం ఉంది.” అని అశోక్‌లాల్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాప్రతినిధులు పదవుల్లో ఉండటం కేవలం రాజకీయ గౌరవం కోసం కాదని, తమ సమాజ హక్కులను కాపాడేందుకు ప్రజలు ఇచ్చిన బాధ్యత అని గుర్తుంచుకోవాలని అన్నారు. “రాజకీయాల కోసం కొట్లాడుకునే సమయం ఇది కాదు.. ఆదివాసీ హక్కుల కోసం కలిసి పోరాడాల్సిన సమయం. 1/70 చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయించేలా కృషి చేయాలి” అని ఆయన కోరారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మౌనం వీడి ఆదివాసీ సమాజం తరఫున గళమెత్తకపోతే, భవిష్యత్తులో ఆదివాసీ చట్టాలు, హక్కులపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతారా? లేక రాజకీయ స్వార్థాల కోసం హక్కులను తాకట్టు పెడతారా? ఎవరు ఆదివాసీ సమాజం కోసం పనిచేస్తున్నారు, ఎవరు రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు అన్నది ఆదివాసీ సమాజం నిశితంగా గమనిస్తుందని ఎస్. అశోక్‌లాల్ తెలియజేసారు.

పి వి కే అధినేత పల్లె రఘునాథ్ రెడ్డి
సతీమణి పల్లె ఉమా 66వ జయంతి వేడుకలు.



జనసముద్రం న్యూస్ అమడగూరు 17/08/2026

అమడగూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చౌడేశ్వరి దేవి ఆలయంలో పల్లె ఉమా జయంతి వేడుకలు పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజల మధ్యన కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ ఆమడగూరు మండలం రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా మేడం కు ప్రత్యేకమైన గౌరవం అభిమానం మండల ప్రజలపై ఎనలేని ప్రేమ సంతోషాలు ఉండేవి. అలాంటి మహా మనిషి పల్లె రఘునాథ్ రెడ్డి భార్య పల్లె ఉమా మండలానికి స్కూల్స్ గాని సిసి రోడ్లు గానీ హాస్టల్స్ బిల్డింగ్స్ మరియు పేద రైతులకు ఆర్థిక సాయం పేద విద్యార్థులకు ఉన్నతమైన చదువు ల కోసం కాలేజీలో సీట్లు ఇవ్వడం పేదలకు హాస్పిటల్లో ఉచితంగా ఆపరేషన్లు చేయించడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు పల్లె ఉమా చేయించారు కావున పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కే అధినేత కిషోర్ రెడ్డి వారి పిల్లలపై మండల ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని మండల నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసిశ్రీనివాస్ రెడ్డి కందుకూరుపల్లి కృష్ణమూర్తి జెకె పల్లి గాన చిన్నప్ప శేఖర రెడ్డప్ప ప్రభాకర కృష్ణారెడ్డి రాజారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు మార్కెట్ డైరెక్టర్ మంజప్పా రఘువీరారెడ్డి మంజుల లక్ష్మన్న స్టోర్ డీలర్ గాయత్రి కొట్టువారి పల్లి సీనియర్ నాయకులు రమణ తదితరులు నాయకులు పాల్గొన్నారు

కళ్లచెరువు గ్రామంలో దాడులు రామాంజనేయులు
అనుబెల్లపు ఊటను ధ్వంసం





జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 17

ఏలూరు కె.వి.ఎన్. ప్రభు కుమార్ మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, ఏలూరు జిల్లా ఏ. ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి కామవరపుకోట మండలం కళ్లచెరువు గ్రామంలో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా తోలం రామాంజనేయులు అంజి అను వ్యక్తి కు సంబంధించిన 50 ల్ం. పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, ఆ వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేసి చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామం లో పాత నాటు సారాయి కేసులో నేరస్తుడు అయిన బాణవతు వెంకటేశ్వర రావు అను వ్యక్తి ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (తహశీల్దార్) వారి ఎదుట 129 బంస్ చట్టం ప్రకారం హాజరు పరచగా , మేజిస్ట్రేట్ (తహశీల్దార్) వారు సంవత్సరము కాలమున కు సశ్రమవర్తన తో ఉండవల్సినదిగా బాండ్ ప్రకారం బైండ్ ఓవర్ చేయడమైనది!

అలాగే ఈ రోజు కామవరపుకోట , చింతలపూడి మండలం లో గల పలు మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరపాలని తగు సూచనలు జారీ చేసినారు!

ఈ కార్యక్రమాలలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి.ఐ. .పి. అశోక్ తెలిపారు!

19న ఒంటిమిట్ట మండల సమావేశం

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 17:

ఈనెల 19 తేదీన 10:30 గంటలకు ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుజాతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు

బుచ్చిరెడ్డిపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయం కొడవలూరు పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ డా. అజితా వేజెండ్ల ఆకస్మిక తనిఖీలు.

నెల్లూరు, ఆగస్టు 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజితా వేజెండ్ల, నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయం కొడవలూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో ప్రధానంగా పరిశీలించిన అంశాలు పోలీస్ స్టేషన్‌లోని కేసు రికార్డులు, వివిధ రిజిస్టర్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరాల

సమీక్షించారు. బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీలు, వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

నేరాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను అవసరమైన ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, డ్రోన్ సర్వైలెన్స్, సాంకేతిక ఆధారిత నిఘా విస్తృతంగా వినియోగించాలని సూచించారు. 6

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులతో పాటు ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించి దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్స్ లలో సీసీటీవీ కవరేజీని పెంచేందుకు ప్రజల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. డ్రోన్ సర్వైలెన్స్, సీసీటీవీ లు, సాంకేతిక ఆధారిత నిఘా వ్యవస్థలనునేరాలనివారణలో సమర్థవంతంగావినియోగించాలని తెలిపారు.ప్రజలకు మర్యాదపూర్వకంగా, సత్వర పోలీసింగ్: పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, చట్టపరమైన పరిష్కారం కోసం సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, డిజిటల్ రికార్డుల నవీకరణ, సీజ్ చేసిన వాహనాల భద్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలు మరియు చిన్నారుల భద్రత, రోడ్డు భద్రతపై గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది సంక్షేమంపై ఆరా: పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశమై వారి సంక్షేమం, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, పని పరిస్థితులపై ఆరా తీశారు. సిబ్బంది సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశ్వసనీయమైన పోలీసింగ్ అందించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని నేర నియంత్రణ, ప్రజా భద్రతలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీ ఘట్టమనేని శ్రీనివాసరావు, బుచ్చి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దుర్గాప్రసాద్, ఎస్‌బీ-1 సీఐ శ్రీ దశరథ రామారావు, కొడవలూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ సిహెచ్. కోటిరెడ్డి తదితర అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి
వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించండిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా







నెల్లూరు, ఆగస్టు 17 జనసముద్రం జిల్లా ప్రతినిధి.

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఐటిడిఎ పివో శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన రెడ్డి, మెప్మా, డిఆర్డీఏ పీడిలు కిరణ్ కుమార్, నాగరాజ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్ ప్రకాష్ నాయుడు పై ఎంఈఓ ఫిర్యాదు

జనసముద్రం న్యూస్ అమడగూరు 17/08/2026



సత్య సాయి జిల్లా అమడగూరు మండలం గాజులపల్లి గ్రామం వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న శిరీష మేడం పై ఆమడగూరు మండలం చినగానపల్లి గ్రామం చిన్నగాని పల్లెలో ఉండే తిరుపతి రేవతి భర్త రామ్మూర్తి కుమార్తె టి అమృత మోడల్ స్కూల్లో 9వ తరగతికి జాయిన్ అయినది టి అమృత తిరుపతి మాగంటి స్కూల్ నందు ఏడవ తరగతి పాసై ఎనిమిదో తరగతికి చేర్చుకోవాల్సిన అమ్మాయిని 9వ తరగతిలో కూర్చోబెట్టి బుక్స్ యూనిఫారము ఇచ్చారు ఇప్పుడు తల్లిదండ్రులను పిలవనంపి టి అమృత అనే అమ్మాయిని మేము ఎనిమిదో తరగతిలో కూర్చోబెడతాము 9వ తరగతిలో జాయిన్ అవ్వడానికి అవకాశం లేదు మీరు 8వ తరగతికి జాయిన్ చేసుకుంటామని చెప్పి ఇప్పుడు ఆ సీట్ కూడా లేదు మీరు ఆన్లైన్లో అప్లికేషన్ వేయడం లేదు నైన్త్ క్లాస్ అప్లికేషన్ వేసినారు కావున మీ అమ్మాయిని మీ ఇంటికి పిల్చుకోండి అని చెప్పడంతో పేరెంట్స్ ఇన్ని రోజులు 9వ తరగతికి జాయిన్ చేసుకున్నారు ఇప్పుడు 8 కైనా జాయిన్ చేసుకోండి మేడం అని అడగడంతో వాగ్వాదాలు రావడంతో పేరెంట్స్ ను ప్రకాష్ నాయుడు గుణశేఖర్ టి అమృత వాళ్ళ తల్లిదండ్రుల పైన దుస్పర మాటలు మాట్లాడి కాంపౌండ్ అవతల వెళ్ళండి మీరు తర్వాత మాట్లాడతాము అని మీకు ఇక్కడ రావడానికి సంబంధం లేదు. మీరు ఎవరని దుబారుగా మాట్లాడడం అనుచిత వ్యాఖ్యలు చేయడం అతని నెట్టు వేయడం జరిగింది అని టి అమృత వారి తల్లిదండ్రులు రామ్మూర్తి రేవతిపై వాగ్వాదానికి దిగి అక్కడి నుంచి వాళ్ళని పంపించేశారు వారు అక్కడ నుండి ఎంఈఓ కు ఫిర్యాదు చేయగా ఎంఈఓ జిలాన్ భాష సెవెంత్ పాస్ అయినది ఎయిత్ క్లాస్ చేర్చుకోండి అని చెప్పడంతో ప్రిన్సిపాల్ మేడం చేర్చుకోనని ఎంఈఓ గారికి తెలియజేయడమైనది ఎవరు చెప్పినా నా స్కూల్లో నేను చేర్చుకోని మాట్లాడడం జరిగింది ఈ విషయం పైన ఎంఈఓ జిలాన్ భాష ఎంఈఓ 2 సంపూర్ణ మేడం ఫోన్ ద్వారా చెప్పిన ఆమె చేర్చుకోవడం లేదు కావున మీరు డిఇఓ దగ్గరికి వెళ్ళండి అమృత వారి తల్లిదండ్రులకు ఎంఈఓ తెలియజేయడమైనది ఈ విషయం పైన మీడియా అడిగినప్పుడు టీచర్ ప్రకాష్ నాయుడు మీరు కథనాలు రాస్తే వార్తలు రాస్తే రాసుకోండి మాకు ఎటువంటి ఇబ్బంది లేదు అని మీడియా పైన చులకనగా మాట్లాడడం జరిగింది ఈ సమస్య పైన డీఈఓ ఎంఈఓ ఉన్నత అధికారులు స్పందించి మాకు న్యాయం చేస్తారని అమృత వారి తల్లిదండ్రులు తెలిపారు

కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లను సందర్శించిన చింతపల్లి ఎస్డిపిఓ

జిల్లా ఇంచార్జి జన జన సముద్రంన్యూస్.తేది ఆగస్టు 17



అల్లూరి జిల్లా కొయ్యూరు చింతపల్లి ఎస్డిపిఓ సోమవారం కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లను సందర్శించి స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పరిపాలన, కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమీక్షించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కొయ్యూరు సీఐ, మంప ఎస్ఐ తో కలిసి మంపలోని ఏపిటీడబ్ల్యూఆర్ జూనియర్ బాలుర కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, డిజిటల్ భద్రత, మహిళలపై జరిగే నేరాలు, చట్టపరమైన అవగాహన, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో విజయాలు సాధించాలని ఎస్డిపిఓ సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని, రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

ఈ అవగాహనా కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసంతో పాటు సామాజిక బాధ్యత, చట్టపరమైన అవగాహన, భద్రతా చైతన్యాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈరోజు పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం శ్రీ గోదాదేవి పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు మెగా ఆయుర్వేద వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ కాంచన డాక్టర్ స్వర్ణలత

(జన సముద్రం నాయక్ రాజుపాలెం)



మండలం లోని గోదాదేవి పద్మావతి సైత వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు పై అధికారులు అరుణ్ బాబు ఆయుష్ డైరెక్టర్ మరియు ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారం మెగా ఆయుర్వేద వైద్య శిబిరము డాక్టర్లు ఆర్ శ్రీనివాస్ కోట నెమలిపురి డాక్టర్ కాంచన గణపవరం డాక్టర్ స్వర్ణలత బెల్లంకొండ ఆధ్వర్యంలో దేవాలయం కు వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి తరుణ వ్యాధులకు దీర్ఘకాలిక వ్యాధులకు వాత వ్యాధులకు మధుమేహం కీళ్ల రోగ కీళ్లవాతం స్త్రీ సంబంధిత వ్యాధులకు చర్మవ్యాధులకు మధుమేహంకు రక్త చాపముకు మొదలగు వ్యాధులకు ముఖ్య అతిథి ఆలయ ట్రస్ట్ చైర్మన్ పుత్తూరు వెంకట సుబ్బారావు ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ఆయుర్వేద వైద్య సేవలను 634 మంది వినియోగించుకున్నారని డాక్టర్లు ఆర్ శ్రీనివాస్ కాంచన స్వర్ణలత తెలియపరిచినారు ఈ కార్యక్రమానికి సహకరించిన దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులకు ఆయుష్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది ఎస్ లక్ష్మీనారాయణ వెంకటరమణ జిలాని మరియు యోగా టీచర్లు వెంకటరమణ పద్మజా కోటేశ్వరమ్మ గ్రామ పెద్దలు సురేష్ వెంకటేశ్వర్లు గోవిందమ్మ సుశీలమ్మ మొదలగు వారు పాల్గొన్నారు

ఏపీయూడబ్ల్యూజే 70వ వార్షికోత్సవ ఉత్సవం గాడిపర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో ఘనంగా నిర్వహణ





జడ సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 17

మాచర్ల: ఏపీయూడబ్ల్యూజే 70వ వార్షికోత్సవ వేడుకను మాచర్ల నియోజకవర్గంలో గాడిపర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో శుభోత్సాహంతో నిర్వహించారు. జిల్లాపరిధిలోని వివిధవిధానాలతో కలిపి ప్రతిష్ఠాత్మకంగా జరిపిన ఈ ఉత్సవ కార్యక్రమానికి స్థానిక రాజకీయ, సామాజిక వర్గాల నుంచి పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ లోని జర్నలిస్టు మిత్రులు కలిసి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని స్థానిక సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులు చేతకు అందజేశారు. పత్రంలో ప్రధానంగా పౌర సౌకర్యాల, పేద వారి సంక్షేమ కార్యక్రమాల వేగవంతత, గ్రామ శోలపరమైన అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై తక్షణ చర్యల కోరుదల వెలిబుచ్చారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా సంబంధిత అధికారులకు వివరాలు పంపి త్వరిత నిర్ణయాల పై చర్యలు తీసుకోవాలని స్థానిక నేతృత్వం ఆశ ప్రకటించింది. తదుపరి కార్యక్రమంలో, వేడుక నిర్వాహకులు స్వామి వివేకానంద సేవాశ్రమానికి చేరి వృద్ధులు మరియు అనాథుల కోసం అన్నప్రాసాద విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగస్వామ్యంగా హాజరైన అధికారులు, సామాజిక కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు వృద్ధులు, చిన్నారులకు ఆహారాన్ని అందజేశారు మరియు సేవాశ్రమ సిబ్బందితో మాట్లాడి అదనపు అవసరాలపై సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వివిధ మీడియా ప్రతినిధులు వైవిధ్యంగా పాల్గొన్నారు. పాల్గొనిన ప్రముఖ జర్నలిస్టులు, 0న్యూస్ ఇన్ చానెల్ ప్రతినిధులలో బిగ్ టీవీ జానీ, ఏబీఎన్ సాయి, ఎన్టీవీ అక్బర్, వై రామచంద్ర రెడ్డి, మహా టీవీ గణేష్, 99 టీవీ కరిముల్లా, ఆంధ్రజ్యోతి రవి, ఆది విశ్వ యాదవ్, బత్తిన మల్లి, గంటా ధనుంజయ, సిటీ కేబుల్ సునీలు, దుర్గి కోవూరు శీను, కోట యోహాను, సుమన్ టీవీ శివ, ఐ న్యూస్ రాజా, ప్రైమ్ 9 వెంకీ, ప్రజానాడి శ్రీను, ఎస్ఎం సుభాని, చిన్న నాయక్ తదితరులు ఉన్నారు. వారికి నాయకత్వం చూపిన గాడిపర్తి శ్రీనివాసరావు స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాజెక్టుల ప్రాధాన్యతపై వివరంగా మాట్లాడుతూ ప్రజా పక్షంతో కలిసి పనిచేయాలని ఉత్సాహపూర్వకంగా ఆహ్వానించారు. నిర్వాహకులు ప్రకారం, ఈ దినోత్సవం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, మీడియా, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయాన్ని పెంచడం అనే ద్రిష్టితో ప్లాన్ చేయబడినదని చెప్పారు. స్థానికులు, భాగస్వాములు గొప్ప స్పందనతో పాల్గొనగా విజయవంతమయిన కార్యక్రమంగా ఇది నిలిచిందని అతడి కార్యవర్గం అభిప్రాయపడింది.

మొగల్తూరు లో మెగాస్టార్ అభిమానులు సేవా కార్యక్రమాలువసతి గృహ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, డిస్టనరీలు పంపిణీ

వసతి గృహంలో విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్నసొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు

మొగల్తూరు ఆగస్టు17 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు గ్రామాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మొగల్తూరు సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు కోరారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని సోమవారం మొగల్తూరు ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు లక్కు బాబి ఆద్వర్యంలో నోట్ పుస్తకాలు, డిస్టనరీలు, వసతి గృహంలో విద్యార్థులకు అవసరం అయ్యే రెండు సీలింగ్ ఫాన్లు బహుకరించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పేదలకు, అనారోగ్య సమస్యలతో ఉన్నవారందరికి





అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించేలా కార్యచరణచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు కొపెల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, మండల అభిమాన సంఘ ఉపాధ్యక్షుడు మైలాబత్తుల రాంబాబు, అభిమానులు , ముక్కు పుల్లయ్య నాయుడు, ముక్కు గిరి, దాసరి కృష్ణాజీ, దేశంశెట్టి శ్రీను, మెండి రాజేష్, పులపర్తి ప్రతాప్, దూసనపూడి సత్యనారాయణ, ముక్కు గిరి, వాటాల దుర్గరాజు, నంబుల నాగబాబు, కవురు నాగేశ్వరరావు, గుగ్గిలపు శివరామకృష్ణ, బళ్ళ సత్తిబాబు, బొక్కా చంటి, గన్నాబత్తుల రామ్కుమార్, మేడిద ప్రభాకర్, దూసనపూడి కోటి, కొప్పర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చిన జిల్లా కలెక్టర్పల్లె వీక్షణ కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు మహిళా వ్యాపారవేత్తకు రూ.80 వేల ఆర్థిక సహాయం

ఒక చిన్న ఆలోచనకు ప్రోత్సాహం.. ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా



నెల్లూరు, ఆగస్టు 17 : జనసముద్రం జిల్లా ప్రతినిధి

ఒక చిన్న ఆలోచనకు ప్రభుత్వ ప్రోత్సాహం తోడైతే.. అది ఒక కుటుంబానికి ఆర్థిక భరోసాగా మారుతుంది. ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, వారి ఆశయాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "పల్లె వీక్షణ" కార్యక్రమం ఇందుకు మరోసారి నిదర్శనంగా నిలిచింది.

నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ముత్తుకూరు మండలం పిడతాపోలూరు పంచాయతీ జంగాలకండ్రిగ గ్రామానికి చెందిన ఎద్దుల కళ్యాణికి రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. పల్లె వీక్షణ కార్యక్రమంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ జిల్లా కలెక్టర్ ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.జిల్లా కలెక్టర్ మానసపుత్రికగా నిర్వహిస్తున్న "పల్లె వీక్షణ" కార్యక్రమంలో భాగంగా 2026 జూన్ 19న ముత్తుకూరు మండలం పిడతాపోలూరు పంచాయతీ జంగాలకండ్రిగ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భ్రమరాంబిక సంఘ సభ్యురాలు ఎద్దుల కళ్యాణి ఏర్పాటు చేసిన కంపోస్ట్ ఎరువు తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ఈ యూనిట్‌లో రైతుల వద్ద నుంచి పశువుల పేడను కొనుగోలు చేసి, దానిని కంపోస్ట్‌గా మార్చి, అందులో వేపపిండిని కలిపి నాణ్యమైన కంపోస్ట్ ఎరువును రైతులకు అందిస్తున్నారు. అదేవిధంగా అరటి, మామిడి పండ్ల వ్యాపారం కూడా నిర్వహిస్తున్నారు. కళ్యాణి చేస్తున్న కృషిని, రైతులకు అందిస్తున్న నాణ్యమైన ఎరువును, ఆమె నిర్వహిస్తున్న వ్యాపార కార్యకలాపాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

ఈ సందర్భంగా కళ్యాణి, ఆమె భర్త తమ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు వేపకాయల పొడి తయారు చేసే యంత్రాన్ని కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఎంత మొత్తం అవసరమని కలెక్టర్ అడగగా రూ.80 వేల వరకు అవసరమని వారు తెలిపారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, తన సొంత నిధుల నుంచి రూ.80 వేల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి, పల్లె వీక్షణ కార్యక్రమంలో ఇచ్చిన హామీని నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కార్యరూపంలోకి తీసుకువచ్చారు. రూ.80 వేల చెక్కును స్వయంగా కళ్యాణికి అందజేసి, మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకత్వానికి, ప్రజల ఆశయాలకు అండగా నిలిచే పరిపాలనకు కలెక్టర్ హిమాన్షు శుక్ల నిదర్శనంగా నిలిచారు.

ప్రజా సమస్యలను కేవలం వినడంతోనే పరిమితం కాకుండా, వాటికి పరిష్కారం చూపడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో ఉన్న ప్రతిభను, ఆలోచనలను, చిన్నతరహా వ్యాపారాలను గుర్తించి ప్రోత్సహించడం "పల్లె వీక్షణ" కార్యక్రమం ప్రత్యేకత. ఒక మహిళ తనకు తానుగా ఉపాధి కల్పించుకోవడమే కాకుండా, రైతులకు ఉపయోగపడే కంపోస్ట్ ఎరువును తయారు చేస్తూ, తన వ్యాపారాన్ని విస్తరించాలనే ఆలోచనతో ముందుకు రావడాన్ని జిల్లా కలెక్టర్ ప్రోత్సహించడం మహిళా సాధికారతకు మరింత ఊతమిచ్చింది.

ఈ ఆర్థిక సహాయం అందుకోవడం పట్ల కళ్యాణి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పల్లె వీక్షణలో తన సమస్యను విని, తాను కోరిన సహాయానికి సానుకూలంగా స్పందించడమే కాకుండా, ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకుని రూ.80 వేల ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన దుర్గాభవానీ

కుటుంబ సభ్యులు గురువుల ప్రోత్సాహం వల్ల ఇది సాధ్యమైందివిజేత దుర్గ భవాని

భీమవరం ఆగస్టు17 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

భీమవరం రూరల్ మండలం వెంప ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ములుగుర్తి దుర్గాభవానీ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.పూర్ణచంద్రరావు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19 నుండి తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయిలో పోటీల్లో దుర్గాభవానీ పాల్గొంటుందన్నారు. కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటిన దుర్గాభవానీకి పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ బి.శ్యాంబాబు, ఉపాధ్యాయులు బి.సంధ్యారాణి, గ్రామ పెద్దలు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. అనంతరం దుర్గ భవాని మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో నిలవడానికి మా కుటుంబ సభ్యులు గురువులు ప్రధాన కారణం అని వారి ప్రోత్సాహం వల్ల పట్టుదలతో అటు చదువులోని ఇటు క్రీడల్లోని రాణిస్తున్నానని దృఢ సంకల్పం పట్టుదల ఉంటే ఎక్కడినుంచైనా విజయాలు సాధించవచ్చు అని ఈ విషయం తెలియక చాలామంది పిల్లల తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూల్ మోజులో పడి అధిక ఫీజులు చెల్లించలేక అప్పుల ఊబిలో కురుకుపోతున్నారని



దుర్గ భవాని తెలిపారు. క్రీడా పోటీల్లో దుర్గాభవానీ మరింత ప్రతిభ కనబర్చి గ్రామానికి, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

పాత, కొత్త నూతనగూడెంలో టీడీపీ డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న

శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, మండల అధ్యక్షులు మంగిలి వెంకటరమణ



జనసముద్రం న్యూస్,

కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్ ,

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, పాత , కొత్త నూతనగూడెం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హాజరయ్యారు, గ్రామ ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు,విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలకు మంచి స్పందన వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, నల్ల రాంబాబు, బెజవాడ గోపి, ఎడ్ల వినోద్, పూనం శశికళ, మడత లక్ష్మి, జల్లెపల్లి సుబ్బారావు, పట్నాల నారాయణరావు, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి రూ.20 లక్షల విరాళం



నెల్లూరు, ఆగస్ట్ 17 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి కు ఆర్. సుభాషిణి రూ. 20 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్, జిల్లా సైనిక సంక్షేమ బోర్డు చైర్మన్ హిమాన్షు శుక్లా కి అందజేశారు.

దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న సాయుధ దళాల సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి తోడ్పడే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు ఆర్. సుభాషిణి తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సాయుధ దళాల సంక్షేమానికి అందించిన ఉదారమైన సహకారానికి ఆర్. సుభాషిణిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భూదరాళ్ల పంచాయతీలో రహదారుల దుస్థితి.

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 17

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం భూదరాళ్ల పంచాయతీ పరిధిలోని పలు రహదారులు అధ్వానంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా పరిణమించాయని వైఎస్సార్‌సీపీ పంచాయతీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంకిపాటి శివకుమార్ ఆవేదన వ్యక్తం .వంతమర్రి నుంచి గరిమండ, గొర్రిలమెట్ట నుంచి అన్నవరం, కన్నవరం నుంచి కునుకూరు, కన్నవరం నుంచి బొడ్డుమామిడి వరకు ఉన్న రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్సులు కూడా గ్రామాలకు చేరుకోలేని దుస్థితి నెలకొందని అన్నారు.రహదారుల దుస్థితి కారణంగా గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శివకుమార్ పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే రహదారులను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల నూతన రహదారులు నిర్మించాలని,అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.


అమడగురు ఆదర్శ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తు



జనసముద్రం న్యూస్ అమడుగురు 17/08/2026

ఆమడగూరు మండలం (ఆంధ్రప్రభ) ఆగస్టు 17 గాజులపల్లి దగ్గర వెలిసిన ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులకు పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ శ్రీమతి కే శిరీష బాయితెలిపారు ఆదర్శ కళాశాలలో 9 10 11 12 తరగతి లకు పిజిటి భౌతిక శాస్త్రం బోధించుటకుగాను గంటల ప్రకారం గంటకు 250 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వబడుతుంది సంబంధిత సబ్జెక్టులో ఎంఎస్సీ బీఈడీ అర్హత కలిగి ఉండవలెను అర్హత కల అభ్యర్థులు మీ దగ్గర ఉన్న సర్టిఫికెట్స్ అదర్స్ పాఠశాలలో సమర్పిస్తే ప్రిన్సిపల్ శిరీష భాయ్ మేడం ఎంఈఓ ఆఫీస్ లో అప్లికేషన్ అందజేస్తారని తెలియజేశారు.

పిజిఆర్ఎస్ కు రెండు అర్జీలు



తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 17/ జనసముద్రం న్యూస్ :

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మిర్తిపాడుకు చెందిన ఎమ్. మణికంఠ ఉండేశ్వరపురంలోని తన పొలానికి రీసర్వే నిర్వహించాలని కోరారు. అలాగే వంగలపూడికి చెందిన ఎ. పోసియ్య సీతానగరంలో తండ్రి ద్వారా వచ్చిన 40 సెంట్ల భూమి తన అన్న పేరుపై ఉందని, దాన్ని సరిచేసి ఇద్దరికీ సమానం చేసి పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీలు సమర్పించారని భారతి తెలిపారు.

శ్రీ కోదండరామ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జక్కంపూడి విజయలక్ష్మి



తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 17/ జనసముద్రం న్యూస్ :

స్థానిక చిన్నకొండెపూడి గ్రామంలో సోమవారం నాడు శ్రీ కోదండరామ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన కోడే దుర్గారావు, ఆకుల రత్తయ్య దంపతుల చేతుల మీదుగా వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా సాగింది. ఈ శంకుస్థాపన మహోత్సవంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

గుడ్లవల్లేరు గ్రామంలో క్షీణించిన పారిశుధ్యం ఆందోళనలో గ్రామస్తులు .

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి
సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 17.





మండల ప్రధాన కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో పారిశుద్ధ్యం క్షీణించింది. గ్రామంలోని ప్రధాన రహదారులు మినహాయిస్తే అంతర్గత రోడ్లలో ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారాలు దర్శనమిస్తున్నాయి. యదేచ్ఛగా పందుల సైతం ఎక్కడబడితే అక్కడ సంచరిస్తుండడంతో తిరుగుతుండడంతో ఏ వ్యాధులు ప్రభలతాయానని గ్రామస్తులు ఆందోళనలో ఉన్నారు. కనీసం విద్యుత్ దీపాలు సైతం వెలగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గుడ్లవల్లేరు గ్రామం కృష్ణాజిల్లాలోని ఒక గ్రామం. పేరుకే గ్రామమైన రాష్ట్రవ్యాప్తంగా గుడ్లవల్లేరుకు ప్రత్యేక స్థానం ఉంది. చదువులకు అమ్మగా పిలవబడే గుడ్లవల్లేరు గ్రామం రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా విద్యల వాడగా గుర్తింపు పొందింది. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందాన ఉన్నది ఊరు పరిస్థితి. గ్రామంలో ఎక్కడ చూసిన సమస్యలే కనిపిస్తున్నాయి. ఏ వాడ ఏ వార్డు చూసిన అంతర్గత రోడ్లు మురికి మయంగా దర్శనమిస్తున్నాయి. ప్రతిరోజు గ్రామంలో ఉన్న ఉన్నత విద్యాసంస్థలకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విద్యార్థులు బంధువులు వస్తుంటారు. గ్రామంలో పారిశుద్ధ్యం క్షీణించడంతో గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారాలు యదేచ్ఛగా సంచరిస్తున్న పందులు గ్రామంలోని ప్రధాన రహదారులు మినహాయిస్తే గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులు అంతర్గత రోడ్లపై ఉన్న చెత్తాచెదారాలను గాలికి వదిలేసారు. రోజుల తరబడి గ్రామంలోని నెహ్రూ నగర్ అంబేద్కర్ నగర్ సాయిబాబా స్ట్రీట్ గ్రామంలోని పలు వార్డుల్లో రోడ్లన్నీ చెత్తా చెదారాలతో నిండి కంపు కొడుతున్నాయి. గ్రామంలో ఉన్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ప్రధాన రహదారులు మినహాయిస్తే అంతర్గత రోడ్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. ఫలితంగా విద్యా వాడలిగా పేరుందిరా గుడ్లవల్లేరు కంపు గ్రామంగా కంపు కొడుతుంది. గ్రామంలో ఎక్కడ చూసిన రోడ్లన్నీ చెత్తలతో నిండి నడవడానికి సైతం ఇబ్బందికరంగా మారింది.

యదేచ్ఛగా పందుల సంచారంగ్రామంలోని రోడ్లన్నీ చెత్తాచెదారాలు కుళ్ళిపోయిన ఆహార పదార్థాలతో నిండిపోవడంతో పందులు రోడ్లపై యదేచ్ఛిగా సంచరిస్తున్నాయి. గ్రామంలోని ఏ పేటలో ఏ వీధిలో చూసిన పందులే కనపడుతున్నాయి. పందుల సంచారం వలన ప్రమాదకరమైన అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉండటంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. పందులను సమూలంగా నిర్మూలించాలని జిల్లా పంచాయతీఅధికారులనుగ్రామస్తులు వేడుకుంటున్నారు. వెలగని విద్యుత్ దీపాలు గ్రామంలో ఏ వీధిలో చూసిన రాత్రి అయితే వెలగని విద్యుత్తు దీపాలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా చదువుల వాడగా పేరుంది నాకు గుడ్లవలేరు గ్రామంలో ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ తోపాటు అనేక విద్యాసంస్థలు పాఠశాలలు ఉన్నాయి. రాత్రి అయితే విద్యార్థులు ట్యూషన్స్ ఇతర అవసరాల కొరకు గ్రామ ప్రధాన సెంటర్ కు వస్తూ ఉంటారు. గ్రామంలోని విద్యుత్ దీపాల పర్యవేక్షణను గ్రామపంచాయతీ అధికారులు గాలికి వదిలేసారు. గ్రామంలో చాలా వార్డుల్లో వెలగని విద్యుత్ దీపాలు దర్శనమిస్తున్నాయి. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సాయిబాబా వీధిలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో స్థానికంగా చదువుకుంటూ నివాసం ఉంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యల పట్ల స్పందించి పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల మూడవ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిన శాసనసభ

బిల్లును సభలో ప్రవేశపెట్టిన మంత్రి నారాయణ

నెల్లూరు, ఆగస్టు 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి

బిల్లుపై స్వల్ప చర్చ తర్వాత ఆమోదం తెలిపిన సభ
ఆస్తుల ఆటోమ్యుటేషన్ అమల్లోకి వచ్చేలా చట్టంలో సవరణలు చేసిన ప్రభుత్వంఇప్పటివరకూ ఆస్తుల రిజిస్ట్రేషన్ తర్వాత యజమాని పేరు మున్సిపాల్టీల్లో నమోదుకు విడిగా మ్యుటేషన్ చేస్తున్న ప్రభుత్వంఇకపై రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే మున్సిపల్ రికార్డ్స్ లో కూడా పేరు మారేలా ఇంటిగ్రేషన్ చేసిన ప్రభుత్వం
రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ ఫీజు చెల్లించేలా సవరణలుకార్పొరేషన్ లు,గ్రేడ్ ల వారీగా మునిసిపాల్టీల్లో మ్యుటేషన్ కు ఏకీకృత ఫీజులు అమలుచేసేలా చట్టంలో సవరణలు చేసిన ప్రభుత్వం

గౌతు లచ్చన్నకు ఘన నివాళులు

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. ఆగస్టు 17.



మండలంలోని కౌతవరంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న విగ్రహానికి రాష్ట్ర బీసీ నాయకుడు కొనకళ్ల బుల్లయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవి, టీడీపీ మండల అధ్యక్షుడు పోలవరపు వెంకట్రావు, కొండలమ్మ ఆలయ చైర్మన్ ఈడే మోహన్, మాజీ అధ్యక్షులు బొబ్బా నరసింహారావు, గౌడ సంఘీయులు రాజులపాటి శ్రీనివాసరరావు, ఈడె కష్ణారావు, పరసా పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు లయన్స్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం.





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 17.

లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సెంటిని హాస్పిటల్ విజయవాడ వారిచే చేపట్టారు. నరాల బలహీనత, గుండె వైద్యం, ఎముకలు, మెదడు, కీళ్ల నొప్పులు, బీపీ, షుగర్ వంటి రుగ్మతలకు వైద్యాన్ని అందించారు. ఈ శిబిరంలో డాక్టర్ కాగిత కష్ణచంద్, డాక్టర్ రాకేష్, డాక్టర్ వేణుగోపాలరావు తదితర వైద్యులకు సన్మానం చేశారు. ఈ శిబిరంలో చికిత్స పొందిన రోగులకు ఉచిత మందుల పంపిణీ చేశారు. లయన్స్ జిల్లా మాజీ చైర్మన్ వైపీసీ ప్రసాద్, గుడ్లవల్లేరు క్లబ్ చైర్మన్ కల్యాణపు నవాబు, కార్యదర్శి విశ్వేశ్వరరావు, కోశాధికారి కొండయ్య, పరంధామయ్య, పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు.

భూదరాళ్ల పంచాయతీలో రహదారుల పరిస్థితి దారుణం, దయానియం



జిల్లా ఇంచార్జిజన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 17

అల్లూరిజిల్లా కొయ్యూరు మండములోఉన్నా 33పంచాయతీ లలో మేజర్ పంచాయతీ భూదరాళ్ల పంచాయతీ పరిధిలోని పలు రహదారులు అధ్వానంగా మారి ప్రజలప్రయాణములుచేయుటకు ఇబ్బందికరంగా పరిణమించాయని వైఎస్సార్‌సీపీ పంచాయతీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంకిపాటి శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.వంతమర్రి నుంచి గరిమండ, గొర్రిలమెట్ట నుంచి అన్నవరం, కన్నవరం నుంచి కునుకూరు, కన్నవరం నుంచి బొడ్డుమామిడి వరకు ఉన్న రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు,, అవస్థలుపడుతున్నారని

తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్సులు కూడా గ్రామాలకు చేరుకోలేని దుస్థితి నెలకొందని అన్నారు.రహదారుల దుస్థితి కారణంగా గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ప్రజలు బాధ పడుతున్నారనిఆరోగ్య కేంద్రాలు చాలాదూరము గాఉన్నాయని శివకుమార్ పేర్కొన్నారు. ఇందు మూలంగా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే రహదారులను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల నూతన రహదారులు నిర్మించాలని,అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ హిమన్ష్ శుక్లా

నెల్లూరు, ఆగస్టు 17: జన సముద్రం జిల్లా ప్రతినిధి.



ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించడంతో పాటు, సమస్యలు తిరిగి తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హిమన్ష్ శుక్లా అధికారులను ఆదేశించారు.
సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి ప్రజలు సమర్పించిన అర్జీలను, అర్జీదారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో అర్జీని పరిశీలిస్తూ, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.
అర్జీలు రీ-ఓపెన్ కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం సంబంధిత అధికారులు అర్జీదారులతో నేరుగా మాట్లాడి, సమస్యకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పరిష్కారం చూపాలని ఆదేశించారు.
ప్రజల సమస్యలను కేవలం అర్జీ పరిష్కారంగా భావించకుండా, సమస్యకు మూలకారణాన్ని గుర్తించి, అర్జీదారుడికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో కావలి, నెల్లూరు ఆర్డీవోలు ఎలీషా, అనూష, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్, సుమారు 30 మంది అర్జీదారులు,అధికారులు, వివిధ మండలాల సర్వేయర్లు, పోలీస్ శాఖకు చెందిన సిఐలు, ఎస్ హెచ్ వోలు, తదితరులు పాల్గొన్నారు.

335 పిటిషన్లతో మెగా డీఎస్సీని అడ్డుకునే కుట్ర

- నిరుద్యోగులపై వైకాపా కుట్రలను అసెంబ్లీలో ఎండగట్టిన
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- కేవలం 148 రోజుల్లోనే 16,347 పోస్టుల భర్తీ ఒక
- చారిత్రాత్మక విజయం
- వైకాపా హయాంలో తెచ్చిన జీవోల ప్రకారమే స్పోర్ట్స్ -
- కోటా భర్తీ.. అవగాహన లేకుంటే ఎలా?
-కోవూరులో నిరసనలకు స్థానికుల స్పందన కరవు.. పక్క నియోజకవర్గం నుంచి జనాలను తరలించారు
-అసెంబ్లీకి వచ్చి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో చర్చించే ధైర్యం వైకాపాకు ఉందా?

నెల్లూరు, ఆగస్టు 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకంతోనే మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టారని, కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న నిరసనలు రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నవేనని, వాస్తవానికి అవి నిరుద్యోగ యువతకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలని స్పష్టం చేశారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజు మెగా డీఎస్సీ అంశంపై ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ల కోసం యువత ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి, ప్రక్రియను పూర్తి చేసి ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు.స్పోర్ట్స్ కోటా నియామకాల్లో ఎక్కడా పొరపాటు జరగలేదు2011 నుంచి ఎన్‌సీఈఆర్టీ నిబంధనల ప్రకారం, టెట్‌లో అర్హత సాధించిన వారు మాత్రమే డీఎస్సీ రాసేందుకు అర్హులని ఎమ్మెల్యే తెలిపారు. నేటి ఉపాధ్యాయులు టెట్‌తో పాటు డీఎస్సీ పరీక్ష రాసి మెరిట్ ఆధారంగా ఎంపికైనవారన్నారు. 2022 తర్వాత కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో విధానాన్ని తీసుకురాగా, 2023లో అప్పటి వైసీపీ ప్రభుత్వం జీవో నంబర్ 77ను 2023 ఆగస్టు 2న జారీ చేసిందన్నారు. దీంతో స్పోర్ట్స్ కోటాలో గతంలో ఉన్న వర్టికల్ రిజర్వేషన్‌కు బదులుగా హారిజాంటల్ రిజర్వేషన్ విధానం అమల్లోకి వచ్చిందని వివరించారు. అదే తరగతి గదిలోని పిల్లలకు మంచి ఉపాధ్యాయుడు అందుతారని చెప్పారు. ఈ వాస్తవాన్ని కూడా అర్థం చేసుకోకుండా కోవూరు నియోజకవర్గంలో నిరసనలు చేయడం సరికాదన్నారు. నిరసనలకు స్థానికుల నుంచి స్పందన లేకపోవడంతో పక్కనే ఉన్న గూడూరు నియోజకవర్గం నుంచి జనాలను తరలించాల్సిన పరిస్థితి వచ్చిందని, ప్రజలు మాత్రం ఇలాంటి రాజకీయ నిరసనలకు సహకరించడం లేదన్నారు. రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న తేడా ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు.ప్రభుత్వ విద్యలో వచ్చిన మార్పు కళ్లముందే కనిపిస్తోందితాను 2016 నుంచి నెల్లూరులో వీపీఆర్ విద్యా స్కూల్ నిర్వహిస్తున్నానని, అక్కడ విద్యార్థులకు అన్నీ ఉచితంగా అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఒకప్పుడు ఒక తరగతిలో 32 సీట్ల కోసం 300 వరకు దరఖాస్తులు వచ్చేవని, ఇప్పుడు ఆ సంఖ్య 120 వరకు పడిపోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా ఉండటం వల్లే ఈ మార్పు వచ్చిందని తెలిపారు. నెల్లూరులో మంత్రి నారాయణ అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలల ముందు కూడా 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యారంగంలో ఇంతటి అభివృద్ధి జరుగుతుంటే, దానిపై ర్యాలీలు, ప్రదర్శనల పేరుతో బురదజల్లే ప్రయత్నాలు చేయడం అనవసరమని విమర్శించారు.పారదర్శకతే కూటమి ప్రభుత్వ బలంకూటమి ప్రభుత్వానికి పారదర్శకతే బలం, ప్రజల విశ్వాసమే పెట్టుబడి అని ప్రశాంతి రెడ్డి అన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ నుంచి మెరిట్ లిస్టులు, ఆన్సర్ కీలు, గ్రీవెన్స్ పరిష్కార విధానం, ఎంపిక ప్రక్రియ వరకు అన్ని వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఐదేళ్ల పాలనలో 'జాబ్ క్యాలెండర్' పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వం కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంతో జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. వైఎస్ఆర్‌సీపీకి నిజంగా ఎవరికైనా మేలు చేయాలనే ఉద్దేశం ఉంటే, చేతనైతే అసెంబ్లీకి వచ్చి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చలో పాల్గొనాలని ప్రశాంతి రెడ్డి సూచించారు.

డోకిపర్రు మహాక్షేత్రంలో అనంత కృష్ణ స్వామి ఆలయం.





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. ఆగస్టు.17.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో నిర్మితమౌతున్న అష్ట నాగ సహిత అనంత కృష్ణ స్వామి ఆలయంలో ప్రతిష్టించే విగ్రహాలకు సోమవారం పూజలు నిర్వహించి ధాన్యావాసం (భద్రపరచడం) చేశారు. ఈ విగ్రహాలను కార్తీక మాసంలో ఆలయంలో ప్రతిష్టిస్తారు. ధాన్యావాసానికి ముందు కొమ్మారెడ్డి విజయభాస్కరమ్మ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వీ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అష్ట నాగసహిత అనంత కృష్ణ స్వామి ఆలయంలో అటు నాలుగు ఇటు నాలుగు నాగులు ఉంటాయి. వాసుకి , అనంతుడు, తక్షకుడు, శంఖపాలుడు, కుశికుడు, పద్ముడు, మహాపద్ముడు,కర్కోటకుడు నాగులను ఈ ఆలయంలో ప్రతిష్ఠిస్తారు. వీటి మధ్యలో అనంత కృష్ణ స్వామి ఉంటారని వేద పండితులు తెలిపారు...

వీరభద్ర స్వామికి విశేష పూజలు



కుందుర్పి ఆగస్టు. 17,జనసముద్రం న్యూస్:

మండల కేంద్రమైన కుందుర్పి లో శ్రావణ సోమవారం సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పుష్పాలతో సుందరంగా అలంకరించారు.
ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు, మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ప్రార్థించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా కనిపించింది.ఉదయం నుంచే యావన్మంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకొన్నారు . ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి జీర్ణోద్ధరణ రిజిస్ట్రేషన్ ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్ట్ లు

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 17:

ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాచర్ల స్వామి వివేకానంద సేవా ఆశ్రమంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు. ఏపీయూడబ్ల్యూజే 70 వ వార్షిక దినోత్సవ కార్యక్రమాన్ని ఐజేయు నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జర్నలిస్టు మిత్రులందరూ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం స్వామి వివేకానంద సేవాశ్రమంకు చేరుకొని వృద్ధులకు, అనాధ చిన్నారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిగ్ టీవీ జానీ, ఏబీఎన్ సాయి, ఎన్టీవి అక్బర్, వై.రామచంద్రా రెడ్డి, మహా టీవీ గణేష్, 99 టీవీ కరిముల్లా, ఆంధ్రజ్యోతి రవి, ఆది విష్ణు యాదవ్, బత్తిన మల్లి, గంటా ధనుంజయ, సిటీ కేబుల్ సునీల్, దుర్గి కోవూరు శీను, కోట యోహాను, సుమన్ టీవీ శివ, ఐ న్యూస్ రాజా, ప్రైమ్ 9 వెంకీ, ప్రజానాడి శ్రీను, ఎస్ఎం సుభాని, చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram